THE ANDHRAPATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

24.12.51

ఆంధ్రపత్రిక

4

300222

శ్రీ మధ్వగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M. 1118 సంపుటం 38. సంచిక 261 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 24-12-1951 వెల 1 అణా, హోమీ 0-1-2.

"వస్తువుల ధరలను మూడోవంతు తగ్గించి రూపాయి మారకపు విలువను ఆరోవంతు హెచ్చించాలి"

నేటి ఆర్థిక కష్టనష్టతిని చక్కచేయడానికి టారిఫ్‌బోర్డు అధ్యక్షుని సూచన

పాట్నాలో భారత ఆర్థిక మహాసభ ప్రారంభం

పాట్నా, డిసెంబరు 23; దేశంలో పరిలసదార్థాల ధరలనూ ఒకే పద్ధతిలో నూటికి 30 తగ్గించటం, రూపాయి మారకపు విలువను ఆరోవంతు హెచ్చించటం—దేశ ఆర్థికవ్యవస్థలో కొన్నివర్గాలమీదనే ఎక్కువగా పడుతున్న భారాన్ని తొలగించి అవ్యవస్థలోగల లోపాలను తొలగించటానికీ, ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అరికట్టటానికీ తీసుకోవలసిన ముఖ్యచర్యలు ఇవి అని భారత టారిఫ్‌బోర్డు అధ్యక్షుడు డా॥ హెచ్. ఎల్. దే నేడు ఉద్ఘాటించారు.

ప్రజల దగ్గర అదనంగా కొరినట్టుగా ఉపసంహరించే నిమిత్తం కొన్నిసరుకులకు పైబడ్డ ద్రవ్యానికీ ప్రభుత్వాలు విలువలేకుండా చేయటం కూడా జరిగింది. 1947 నవంబరు నాటి ధరలకు అన్నిటి ధరలనూ తగ్గించటం ద్వారా ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వం అరికట్టకపోతే దేశంలో ఆర్థిక, సాంఘిక నిలకడ అనేది ఉండదు. ఆర్థికాభివృద్ధికి దృఢమయిన ఆధారమే ఉండదు.

మనదేశ ఆర్థిక పరిస్థితు లన్నిటిలోనూ ముఖ్యంగా కనిపిస్తున్నది హెచ్చుధరల సమస్య. ప్రస్తుతధరలు 1939 ధరలకు నాలుగురెట్లు ఉన్నవి. అనేక ముఖ్యదేశాల్లో ఉన్న ధరలకన్నా ఇవి చాలా ఎక్కువగా ఉన్నవి.

జాతీయాదాయంలో అత్యధిక భాగం వ్యాపారస్తులకూ, భూస్వాములు రైతులకూ, కార్మికులకూ వెళ్లింది. సమాజానికి పన్నెముకవంటి మధ్యతరగతి ఆదాయంమటుకు నానాటికీ పెరిగిపోయిన ధరలకూ, జీవనవ్యయ పరిమాణానికీ ఎంతో వెనకపడి పోయినది. ఈ హెచ్చుధరల తాకిడికి ఈ వర్గం ఎంతో దెబ్బ తిన్నది. దాని జీవనప్రమాణం ఎన్నడూ అభివృద్ధిగా, శారీరక మానసికశక్తి క్షీణతికే కాక, అంతకన్నా ముఖ్యమైన నైతికబలాన్ని కూడా దెబ్బ తీస్తున్నది.

సమాజ భద్రతికూ, స్థిరత్వానికీ ముఖ్యావసరమయిన ఈ మధ్యతరగతి గౌరవప్రదంగా జీవించ కలగాలంటేనూ, జీవియ, అంతర్జాతీయ ధరల వ్యత్యాసాలను తొలగించాలంటేనూ, అత్యావసర పదార్థాలను ధరలను 1947 నవంబర్ స్థాయికి తగ్గించక తప్పదు. 1947 నవంబర్‌లో ధరల మూల్యాంకం 302 ఉండేది. 1951 అక్టోబర్ నాటికి అది 436 అయింది.

రూపాయి మారకపు విలువను పెంచటంకూడా దీనికి అవసరమే.

ధరలను ఈవిధంగా తిక్కువ స్థాయిలో ఉంచవలెనంటే డివిడెండ్ (వ్యాపార లాభాలు) ఏడాదికి 6% కన్నా ఎక్కువ ఉండరాదనో, లేక గతియాదు సంవత్సరాలు మొత్తంగానో నిర్ణయించాలి. నిర్మాణావసర వస్తువుల ధరలు తగ్గించబడినందున అద్దెలనుకూడా తగ్గించాలి.

ధరల పెరుగుదల సమసరించి కరువు భత్యం పెరిగే ఉద్యోగులకు, జీతాలను తగ్గించాలి. అయితే అల్లా జీతాలు మారని నిబ్బందికి ఈ తగ్గింపు ఉండకూడదు.

ధరలను తగ్గించి ఉంచాలంటే అనేక రకాల కంట్రోళ్లను, పరస్పర సంబంధాలతో ఏర్పాటుచేసి, వాటిని పట్టుదలతో అమలుజరపాలి. అత్యావసర పదార్థాల పథకం పంపిణీని ఏర్పాటుచేయాలి. కంట్రోళ్లు నెరవేరటానికి ప్రజల సహకారాన్ని సంపాదించాలి.

ప్రభుత్వ చర్యల వైఫల్యం

ద్రవ్యోల్బణాను అరికట్టటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ధరల పెరుగుదలను కొంతవరకు నిలిపివేసి కానీ, ధరలను తగించలేకపోయినవి. ఈచర్యలు ఫలించకపోవటానికి దేశ విభజనానంతర సంఘటనలు కారణమని నేను భావించను.

పబ్బుకు తెలిసిన్ని వస్తువులనూ, సౌకర్యాలనూ పంపకూర్చకుండా ఊరికే నే పబ్బును ప్రచారం చేయడంవల్ల ఆర్థిక వ్యవస్థలో ఏర్పడ్డ అసమాన పరిస్థితిని చక్కదిద్దాలంటే ఈ కింది చర్యలు తీసుకోవాలి.

(1) అనంగా చెలామణీలో ఉన్న ధనాన్ని ఉపసంహరించటం, దేదా దాని విలువను రద్దు చేయటం. (2) వస్తువుల, సౌకర్యాల ఉత్పత్తిని ఎక్కువగా అభివృద్ధిచేయటం.

ఇంతవరకూ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కానీ, ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదించిన పంచవర్ష ప్రణాళిక కానీ, ప్రస్తుతం సాంఘిక వ్యవస్థలో ప్రస్తుత ఉత్పత్తి బాధాలతోడ ఉత్పత్తి పెంపకానికిగానీ, అదనపుద్రవ్య ఉపసంహరణకుగానీ, కొన్ని సంవత్సరాలు ఏమీ తోడ్పడలేవు."

ఈ పర్యటనలో పాటుగా రెండు సంవత్సరాల పాటు వేతనాలనూ, లాభాలనూ, మక్తాలనూ స్థిరంగా నిర్ణయించటం కూడా అవసరమని ఆయన నేడిక్కడ పాట్నా విశ్వవిద్యాలయంలో ప్రారంభమయిన భారతీయ ఆర్థిక మహాసభకు అధ్యక్షతవహిస్తూ హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థలోగల లోపాలను సరిచేసి, అన్యాయభారాలను తొలగించి, ఇప్పటికే ఎంతో పెరిగిపోయిన ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని సాధారణ మార్గాల్లో అరికట్టరలెనంటే ఇని కనీస చర్యలని ఆయన స్పష్టం చేశారట.

రూపాయి మారకపు విలువను ఆరోవంతు పెంచితే, అది 21 బ్రిటిషు పెన్నీలకూ, 24½ అమెరికన్ పెంట్లకూ సమానం అవుతుంది.

డా॥ జే తమఅధ్యక్షోపన్యాసంలో ఈకింది అంశాలను వివరించారు.

"దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్లో మొదట చెప్పవలసినది ద్రవ్యోల్బణ ప్రమాదం. అది అంతకంతకూ పెరిగిపోయి, వ్యవహారం అదిలివి తప్పి, కొన్ని దేశాల్లో అవసరమయిన కఠోర చర్యలను తీసుకోవకుండా నివారించటానికి, తక్షణం తగిన చర్యతీసుకోటం అవసరం. యూరప్ రష్యాలలో డుటా లేదనే అభిప్రాయం గ్రాహం గారు నూచించలేదని కొందరు వ్యాఖ్యానించారు.

కాశ్మీరునుంచి సేనలను తొలగించడం అంతి ముఖ్యమైన పెద్ద విషయం కాదనిన్ని జనవాక్య నిర్ణయం 7-3లు వేలసేన లేదని నిర్ణయించడమే ముఖ్యమైన విషయమనియూ పాకిస్తాను భావిస్తోంది. డా॥ గ్రాహం కూడా యీ ధోరణిలోనే ఆలోచిస్తున్నాడని రాజకీయవేత్తలు అనుకుంటున్నారు. సైన్యాలను తొలగించే విషయమై వ్యవహారం పరిష్కారం కాకుండా జనవాక్య నిర్ణయము జరిపించుటకై ఒక మధ్యవర్తిని నియమించేయడల ప్రయోజనం లేదు. పరి

(2-వ పేజీ చూడుడు)

భారతదేశానికి అమెరికా సహాయం

హాఫ్‌మెన్ సూచన

సాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 22: పాకిస్తాన్ భారతదేశాలను కమ్యూనిజము బారినుండి తప్పించడానికి ఈ రెండు అధమపక్షం 62 కోట్ల డాలర్లు పెట్టి ప్రజల జీవితి ప్రమాణం 'హెచ్చించాలి' అని ఆర్థిక సహకార సంస్థ మాజీ కార్యక్రమ నిర్వాహకుడు, ప్రస్తుత అధ్యక్షుడు అయిన హాఫ్‌మెన్ నేడు సాన్‌ఫ్రాన్సిస్కోలో ఉపన్యసిస్తూ అన్నారు.

హాఫ్‌మెన్ ఇంకా ఇలా అన్నాడు: ఆసియాలో అమెరికా సైనికపద్దు పెట్టుబడి పెట్టి దేశపరిపాలనను హెచ్చించి, ప్రజల జీవితి ప్రమాణాన్ని హెచ్చించి వుండినట్లయితే చైనా కమ్యూనిస్టుల అధికారం క్రిందికి వచ్చేదికాదు. భారతదేశం గూడ కమ్యూనిసుల హస్తగతం కాకుండా చేయడానికి ఇంకా అవకాశం వున్నది. నాలు సంవత్సరాల కార్యక్రమాన్ని ఒకటి తియారుచేసి భారతదేశంలో దాదాపు 50 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టితే ప్రజల జీవితి ప్రమాణం హెచ్చుతుంది.

గ్రాహం నివేదిక పై ఢిల్లీలో నెహ్రూ - అబ్దుల్లా చర్చలు

రాజధానికి కాశ్మీరు మంత్రులరాక

ఢిల్లీ, డిసెంబరు 22: కాశ్మీరు వ్యవహారంలో ఇండియాకు పాకిస్తానుకు తగాదా పరిష్కారం చేయడానికి అయిక్యరాజ్య సమితిచే మధ్యవర్తిగా నియమింపబడిన డా. గ్రహాం గారుతమ నివేదికను భద్రతామండలికి సమర్పించిన కాశ్మీరునుంచి ఇతర ప్రభుత్వాన్ని సన్నింటిని తొలగించివేసిన పక్షాన కాశ్మీరుప్రజలు అభిమతమును నిర్ణయించుటకై చర్యతీసికోవలయు సన్నది కాని, ముందుగా కాశ్మీరునుంచి పరిసేలను తొలగించే విషయములో ఇండియాకు, పాకిస్తానుకుగల అభిప్రాయ విభేదములను సమన్వయించి తగ్గించుటకు సాధ్యం కాలేదని గ్రహామ్ గారు తమ నివేదికలో వ్రాశారు.

కాశ్మీరుప్రధాని షేక్ అబ్దుల్లా కాశ్మీరు రెవిన్యూమంత్రితోపాటు ఢిల్లీకి వచ్చారు. ప్రధానమంత్రి నెహ్రూ గారు పంజాబులోని పర్యటనముగించి ఢిల్లీకి రాగానే వారితో షేకుఅబ్దుల్లా కాశ్మీరు వ్యవహారంలో కొన్ని ముఖ్య విషయాలు చర్చించగలరని తెలుస్తున్నది. గ్రహాంని నివేదిక సారాంశములు బెల్లడిఅయినవి గనుక, ఇప్పుడుఢిల్లీలో జరుగుచున్న కాశ్మీరువ్యవహార చర్చలు చాలా ముఖ్యమయినవని ఢిల్లీలోని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

జమ్మూ, కాశ్మీరులందు భారతీయ పటాలములను ఉంచినంతి కాలము, యుద్ధ విరమణహద్దు గీతవద్ద అవలి వైపున పాకిస్తాను సేనలనుకూడా ఉండవలయ వలెనని పాకిస్తాను చేస్తున్న వాదనను డా॥ గ్రాహం అంగీకరించినట్లుగా ఆయన సమర్పించిన నివేదికలో సూచింప బడినదనియే ఢిల్లీ వర్గాలవారు ఆ నివేదికను అన్వయిస్తున్నారు. కాని ఎంతి వైన్యం వారు నాన్ని స్థిరంగాని ఉంచవచ్చునో ఆ విషయాన్ని గ్రాహం ఏమీ వ్రాయకుండా ఖుద్ద పూర్వకంగానే మౌనం వహించాడు. సైన్యమును తొలగించడానికి ఇండియా ప్రభుత్వము తోడ్పడుతుందనే అభిప్రాయం గ్రాహం గారు నూచించలేదని కొందరు వ్యాఖ్యానించారు.

కాశ్మీరునుంచి ఇతర ప్రభుత్వాన్ని సన్నింటిని తొలగించివేసిన పక్షాన కాశ్మీరుప్రజలు అభిమతమును నిర్ణయించుటకై చర్యతీసికోవలయు సన్నది కాని, ముందుగా కాశ్మీరునుంచి పరిసేలను తొలగించే విషయములో ఇండియాకు, పాకిస్తానుకుగల అభిప్రాయ విభేదములను సమన్వయించి తగ్గించుటకు సాధ్యం కాలేదని గ్రహామ్ గారు తమ నివేదికలో వ్రాశారు.

కాశ్మీరుప్రధాని షేక్ అబ్దుల్లా కాశ్మీరు రెవిన్యూమంత్రితోపాటు ఢిల్లీకి వచ్చారు. ప్రధానమంత్రి నెహ్రూ గారు పంజాబులోని పర్యటనముగించి ఢిల్లీకి రాగానే వారితో షేకుఅబ్దుల్లా కాశ్మీరు వ్యవహారంలో కొన్ని ముఖ్య విషయాలు చర్చించగలరని తెలుస్తున్నది. గ్రహాంని నివేదిక సారాంశములు బెల్లడిఅయినవి గనుక, ఇప్పుడుఢిల్లీలో జరుగుచున్న కాశ్మీరువ్యవహార చర్చలు చాలా ముఖ్యమయినవని ఢిల్లీలోని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

జమ్మూ, కాశ్మీరులందు భారతీయ పటాలములను ఉంచినంతి కాలము, యుద్ధ విరమణహద్దు గీతవద్ద అవలి వైపున పాకిస్తాను సేనలనుకూడా ఉండవలయ వలెనని పాకిస్తాను చేస్తున్న వాదనను డా॥ గ్రాహం అంగీకరించినట్లుగా ఆయన సమర్పించిన నివేదికలో సూచింప బడినదనియే ఢిల్లీ వర్గాలవారు ఆ నివేదికను అన్వయిస్తున్నారు. కాని ఎంతి వైన్యం వారు నాన్ని స్థిరంగాని ఉంచవచ్చునో ఆ విషయాన్ని గ్రాహం ఏమీ వ్రాయకుండా ఖుద్ద పూర్వకంగానే మౌనం వహించాడు. సైన్యమును తొలగించడానికి ఇండియా ప్రభుత్వము తోడ్పడుతుందనే అభిప్రాయం గ్రాహం గారు నూచించలేదని కొందరు వ్యాఖ్యానించారు.

కాశ్మీరునుంచి సేనలను తొలగించడం అంతి ముఖ్యమైన పెద్ద విషయం కాదనిన్ని జనవాక్య నిర్ణయం 7-3లు వేలసేన లేదని నిర్ణయించడమే ముఖ్యమైన విషయమనియూ పాకిస్తాను భావిస్తోంది. డా॥ గ్రాహం కూడా యీ ధోరణిలోనే ఆలోచిస్తున్నాడని రాజకీయవేత్తలు అనుకుంటున్నారు. సైన్యాలను తొలగించే విషయమై వ్యవహారం పరిష్కారం కాకుండా జనవాక్య నిర్ణయము జరిపించుటకై ఒక మధ్యవర్తిని నియమించేయడల ప్రయోజనం లేదు. పరి

(2-వ పేజీ చూడుడు)

కాశ్మీర్‌లో సైనిక స్థావరాల నిర్మాణానికి అగ్రరాజ్యాల ఎత్తులు

సంస్థానరాజ్యాంగ పరిషత్ అధ్యక్షుని ఆరోపణ

శ్రీనగర్, డిసెంబర్ 22: "సమితి అధ్వర్యాన 'స్వతంత్ర కాశ్మీర్'ను ఏర్పాటు చేయటమే బ్రిటన్-అమెరికా కూటమి ఉద్దేశ్యంగా కనిపిస్తున్నది. ఈ నిర్ణయానికి కాశ్మీర్‌ను బద్ధం చేయడానికి వీలుకలిగించే నిమిత్తం సంప్రదింపులద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదని నిరూపించటానికి మధ్యవర్తి గ్రాహం ప్రయత్నిస్తున్నారు. బయటినుంచి అటువంటి నిర్ణయమే కాశ్మీర్ మీద విధించబడితే అది కాశ్మీరుకే కాక యావత్ప్రపంచానికీ కూడా విషాదకరమయినదని చెప్పక తప్పదు" అని కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు నిన్న కాశ్మీర్ వడ్రంగి మహాసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఈ సమావేశం ఇక్కడికి 34 మైళ్ల దూరంలోఉన్న అనంతనాగ్ అనే చోట జరిగింది.

"సోవియట్ యూనియన్, నవ సైనికమీద దెబ్బతీయటానికి యుద్ధ స్థావరంగా ఉపయోగించటం మీద బ్రిటన్ అమెరికా రాజ్యాలకు కాశ్మీరులో కావలసిందేమీ లేదు. ఈ ఉద్దేశంతో వారు దురాక్రమణ ద్వారా కాశ్మీరును ఆక్రమించుకొన ప్రయత్నించారు. అది విఫలమయేటప్పటికి కుటిలనీతిని ప్రయోగిస్తున్నారు. సమితి ధర్మకర్తృత్వంకింద 'స్వాతంత్ర్యాన్ని' మనం స్వీకరించామంటే, ఆంగ్లో-అమెరికన్ ముఠా 1947-లో సాధించలేకపోయిన దానిని, ఇప్పుడు సాధించగలరనుకొంటారు.

వరనిర్ణయం విధించబడకుండా ప్రజలు జాగ్రత్తపడాలి

ప్రజా ప్రతినిధుల నిర్ణయానికి (ఇండియాతో ఏకంకావటం) భిన్నంగా పరిష్కారం జరక్కుండా ప్రజలందరూ- ముఖ్యంగా కార్మికసంఘాలూ- జాగ్రత్తపడాలి. అటువంటి పరనిర్ణయం దేశంమీద విధించబడితే ఎక్కువగా నష్టపడేది కార్మిక, కర్షకుల ఉద్యమాలే. ఈజిప్టు, పర్షియాల నుంచి గెంటివేయబడుతున్న ఆ దేశరాజ్యాలు ఇప్పుడు కాశ్మీరులో లిప్తవేసుకోగలిగితే అంతికన్నా శోచనీయమయిన సంఘటన మరికటి ఉండదు.

మండలికి హెచ్చరిక

కాశ్మీర్ ప్రజలకు ఏకైక ప్రతినిధి అయిన కాశ్మీరు రాజ్యాంగపరిషత్ నిర్ణయానికి భిన్నంగాఉండే పరిష్కారాలను కాశ్మీరు కార్మికులు సహించరని భద్రతామండలి గుర్తించాలి." అని పాపిక్ హెచ్చరించారు

పరిషత్తుల కర్తవ్యం: న్యాయమూర్తి వెంకట్రామయ్యర్ గారి ఉద్బోధ

మద్రాసు, డిసెంబరు 23: "కళలన్నిటిలోను సంగీతము ఉత్తమమైన దివ్యకళ. ఈ వాద వివాదాపాసన ఈశ్వర సాన్నిధ్యమునకుదారి. పూర్వము కఠిన నగుకులవాసముచేసి త్యాగరాజాది వాగ్గేయకారులు అద్వితీయమైన జ్ఞానమును, పాండిత్యమును, భక్తి శ్రద్ధలతో వార్జించిరి. అనేక కారణములవల్ల ఇప్పుడు చాలామంది విడి విడిజ్ఞానముతో సభలు జరుపుటకు వచ్చుచుండుట విచారకరము. కర్నాటక గానమునకు పునాది వేసినది పురందరదాసు. దాని నొక దివ్యభవనముగా తీర్చి కట్టినది శ్రీ త్యాగరాజు. దానికి మెరుగులు దిద్దినది కవిమూర్తియగు సంగీత శాస్త్రాభిమానులందరు గురుకుల వాస సంప్రదాయమును, సాహిత్యమును, సంప్రదాయసిద్ధమైన సంగీతమును నిలబెట్టవలెననీ, కర్నాటకగాన పరిశుద్ధ తత్త్వమును రక్షించుటకు ఈశ్వరుడు మనకు తగినశక్తి సామర్థ్యములనివ్వవలెనీ ప్రార్థిస్తున్నాను" అని శ్రీ అరియకుడి రామానుజ అయ్యంగారు గోఖలేహాలులో నేడు జరిగిన భారతి లలితకళలసంఘ 19వ వార్షికోత్సవసమావేశమునకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు. గాంధర్వవిద్యాలయ బాలికల ప్రార్థనతో సభ ఆరంభమైంది. జె. వెంకట నారాయణ నాయుడుగారు ఈసంఘము కీర్తిశేషులైన గోపాలకృష్ణ నాయుడుగారి నాటినుంచి లలితకళలకు చేస్తున్న సేవను వివరిస్తూ, సంగీత యోగసాధనచే పవనులు మానవత్వము [illegible] రన్నారు. ఎ. వరదప్ప చెట్టిగారు, ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా, ఆరోగ్య మంత్రి కళా వెంకట్రావు, పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలం గారలు సభకు పంపిన సభాకాంక్షా సందేశాలను చదివారు.

ప్రాగతోపన్యాసంలో కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు ఇల్లా తెలిపారు. సత్యి, సౌందర్య, ఈశ్వరోపాసనలతో భారతదేశము అనన్య సామాన్యమైన సంప్రదాయము కలది. మన పురాణములు సరస్వతీదేవిని వీణాపాణిగానూ, శ్రీకృష్ణుని వేణుగోపాలునిగానూ, శివుని నటరాజుగానూ వర్ణించుటలో చక్కని సాగసు, ప్రాధాన్యమూ ఉన్నది. "శివస్వేత్తి పశుర్వేత్తి, వేత్తిగానరసం ఫణి" అన్నది ఆర్యవచనము. సంగీతము, నాట్యము స్వర్గమునకు సోపానములు. మతానికి, సంగీతానికి మనకు గల అమరత్వ ఎందరో భక్తకళాభిమానులను మన దేశము నందు అవతరింపచేసినది. దాస్య పాశములందున్న నాడే ఇంతి మహాదాత్తి చరిత్రను గాంచిన భారతదేవి స్వతంత్ర భారతిమున ఇంకెంత ఉన్నత పథమునకు పోవలని ఉండునో!"

"కళపా మాన్య ప్రజల సొమ్ము, సంతోషకారణము అయినది. సంగీతములో ప్రజాసామాన్యము కూడుగాని ప్రజాసామాన్యమునకు సంగీతము అవసరము. గాయకులు తాము దివ్యులు మనిగాక, అసామాన్య ప్రతిభగల సామాన్యులుగనే ఎంచుకొని, మామూలు రంజకము, ఉద్రేజకమూ, ఉద్ధారకమూ అయిన సంగీతమును పాటలు కందినవలయు. సంప్రదాయసిద్ధ సంగీతము సంప్రదాయమునకు భంగము లేకుండగనే పామరరంజకముగా వచ్చును. పామర రంజకత్వమునకు ప్రమాణమును నిజానాము ప్రమాదమునకు పాల్పడరాదు."

"హిందూస్థానీ సంగీతము, కర్నాటక సంగీతము పరస్పర విరుద్ధభావములు కలవని తలపరాదు. ఆయా రాజుల కాలమున వారి వారి అభిరుచుల ననుసరించి ఈ రెండు తాళాలు ఉత్పత్తిల్లినవి. విజయనగర రాజుల కాలమున కర్నాటక గానము పుష్కలమైనదినది. రాగ, భావ, గమనములు మన సంగీతమునకు జీవము. ముద్రలు, అభినయము, లయబద్ధమైన అక్షరములు నాట్యమునకు ప్రాణము. రాగ, రసభావముల పరస్పరాన్యోన్యతను మనమూ తరచితరచి చూడవలెను. సంగీతమూ, అభినయము సమానప్రధాన సంప్రదాయములవల నేర్పడగిన విద్యలు. దక్షిణాదివి కన్న ఉత్తరాదిన గాత్రి సాధనకు అధికశ్రద్ధ కలదు. మనము కూడా ఈ శాస్త్రమును పరిశోధనలు జరపవలెను. వీనూ, గ్రామఫోను, రేడియోలవల్ల సంగీతము ప్రజలకు సులభసాధ్యమైనది. పరిషత్తులు ప్రజల కళాభిరుచికి ఊతము నివ్వవలెను. సంస్కృతం, హిందీ, ఇతర దాక్షిణాత్యభాషలలోగల సంగీత సాహిత్యమును నిరాదరించక నే ప్రాంతీయ భాషలో సంగీతమును గుర్తింపవచ్చును.

"ప్రభుత్వము స్థాపించదలచిన కర్నాటక గాన పరిషత్తు, హిందూస్తానీ గాన పరిషత్తు కార్యక్రమము ఉదారయుతముగను, సమగ్రముగను చేయదగును. కాలేజి ఆఫ్ లెక్కాల జీవి నిర్వహించు చున్నట్లే మద్రాసు విశ్వవిద్యాపరిషత్తు సంగీత శాస్త్ర కళాశాలను స్థాపించవలెను. సంగీతమునకు ఒక నిఘంటువు, చక్కని పరిషద్భవనము, సాధించుటకు సంగీతాభిమానులంతా కృషిచేయ వలెను."

ప్రారంభోపన్యాసం

సభను ప్రారంభిస్తూ న్యాయమూర్తి టి. ఎల్. వెంకట్రామ అయ్యరుగారు ఇల్లా చెప్పారు: "సంగీతకళకు ఆనాదినుంచి మనదేశమున అగ్రస్థానము నే ఇచ్చినాము. 'నాదబ్రహ్మము' అను పదము మనకందరకు పరిచయమే గాని దాని అర్థమునుగూర్చి ఇదమిద్దమని చెప్పలేకున్నాము. భక్తిపరమైన సంగీతము మనకు ముక్తినిచ్చునదిగాన నాదము బ్రహ్మమనుచున్నాము. మతమును కళను, మనజాతికి జీవకర్రగా చేసినాము. గాంధర్వము సామవేదమునకు, సంగీతము భక్తిగీతములకు సంబంధించి ఉన్నది. ఇది ఒక అభిప్రాయము. కాని యాజ్ఞవల్క్యాచార్యులు ఇట్లు అనుచున్నారు: "వీణావాదన తత్త్వజ్ఞుడు శ్రుతిజాతివిశారదుడు, తాళజ్ఞుడు ప్రయాసేన, మోక్షమార్గం నియచ్ఛతి" అని. అనగా వీణను తనవశము చేసుకున్నవాడు, రాగ, తాళ గతులనెరిగినవాడు మోక్షమార్గమును పొందుచున్నాడు. ఈవిధముగా సంగీతము దివ్యమైనది. ఆత్మానుభూతికి, యోగసాధనకు, సంగీతశాస్త్రజ్ఞానము చక్కని ఉపాధి. నాదోపాసనచేతనే బ్రహ్మమును పొందగలము. రాగములను మేళములుగ విభజించి, మేళకర్తలను నిర్ణయించి, వారి రూపు రేఖా విలాసములను మన పూర్వులు సృష్టిపరిచినారు. రాగ భావము నెరిగి, చక్కగా ఊహించి, గ్రహించి వినాయకుడు తాను ఆరసానుభూతిని పొందుటే గాక,

(2వ పేజీ చూడుడు)

పండిట్ నెహ్రూ స్వాగతానికి ఆంధ్రలో ఏర్పాట్లుపూర్తిఅయినవి

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని సంతృప్తి

మదరాసు, డిసెంబరు 23: ఆంధ్రదేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూకు అఖండ స్వాగతమిచ్చుటకు ఏర్పాట్లు అన్నీ పూర్తి అయ్యాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తెలియచేశారు.

నూనె విక్రయించేహక్కు పర్షియాకు లేదు

బ్రిటిష్ ప్రభుత్వ వాదం

లండన్, డిసెంబరు 22: ఇరాన్ నూనెతగాదా పోగ్‌లోని అంతర్జాతీయన్యాయస్థానంలో విచారణలో వుండడంవల్ల ఆంగ్లో-ఇరానియన్ నూనెకంపెనీ ఆస్తి అయిన నూనెను పర్షియా అమ్ముకొనే హక్కును బ్రిటన్ గుర్తించదని తెలిపే పత్రాన్ని బ్రిటన్ పెహ్రానులో పర్షియన్ ప్రభుత్వానికి అందజేసింది. ఈ పత్రంలో ఇలావున్నది: పర్షియన్ నూనెను బ్రిటిష్‌వారులు కొనడానికి బ్రిటన్ సమ్మతించదు. ఈ విషయము న్యాయస్థాన విచారణలో వున్న విషయమని బ్రిటన్ భావిస్తున్నది. ఈ నూనెను పర్షియా అమ్ముకునే హక్కును బ్రిటన్ గుర్తించదు."

10 రోజులయిన తరువాత తమ యిష్టం వచ్చినవారికి నూనె అమ్ముకునేహక్కు తమకుంటుందని పర్షియా పంపిన శీర్షికానికి సమాధానంగా బ్రిటన్ ఈ పత్రాన్ని అందజేసింది. అంతర్జాతీయ న్యాయస్థానము ఫీబ్రవరిలో తీర్పు నివ్వవలెను.

పర్షియన్ పార్లమెంటు ప్రతిష్టంభన

టెహరాన్, డిసెంబర్ 21: ప్రతిపక్ష వర్గంవారి బైఖరిని నిరసిస్తూ 38 మంది పర్షియన్ పార్లమెంటు సభ్యులు, ప్రధానికి అనుకూలురయిన వారు, సభకు రావడం మానారు. ప్రతిపక్షం వారి క్షమాపణ చెప్పేదాక సభకు రానని వారు అధ్యక్షునికి తెలియజేశారు. ఇంగువల్ల పార్లమెంటు సమావేశం జరుగడానికి వీలు లేకుండా వున్నది. ఎందువల్లననగా కోరమ్ లేదు ఈ ప్రతిష్టంభన యేర్పడి మూడురోజులైంది. మధ్యవర్తులుచేసిన కృషి విఫలమైంది. ప్రతిష్టంభన యథాప్రకారంగా వున్నది.

అమెరికాపై రష్యా ఆరోపణలు

రాజకీయసంఘ తిరస్కృతి

ప్యారిస్, డిసెంబరు 21: కొరియా ఫారమ్ దేశాలలో అమెరికా పంచమ పంక్తిని లేవదీస్తుందనే ఆరోపణను సమితి రాజకీయసంఘం నేడు గొప్ప మెజారిటీతో నిరాకరించింది. అమెరికా పరస్పర భద్రతాచట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ రష్యా ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు 39-5 వోట్లుతో నిరాకరించారు. కొరియా ఫారమ్ దేశాలు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశాయి. ఈ తీర్మానంపై మూడు రోజులనుంచీ చర్చ జరుగుతున్నది.

67 లక్షల ఎకరాల భూమి

హిందువులు నిక్కులు

ప. పంజాబులో వదలి వచ్చారు

లాహోరు, డిసెంబరు 21: నిజిజన జరిగిన తరువాతి పశ్చిమ పంజాబు నందలి హిందువులు నిక్కులు 66 లు. 60 వేల ఎకరాలభూమి వదలి భారతదేశానికి వచ్చారని పశ్చిమ పంజాబు ఎకౌంటీలో భూసంరక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

"అందులోగలో 38,244 కౌంటరేక గృహాలున్నవి. 5,800 కౌంటరేక గృహాల్లో వీర వేల స్థానికులు నివసిస్తున్నారు. 33,444 కౌంటరేక గృహాల్లో 3,24,440 శరణార్థులకు వసతులు కల్పించబడినవి" అని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ పార్లమెంటరీ కార్యదర్శి తెలిపారు.

పర్షియారాజు భూదానం

టెహరాన్, డిసెంబరు 22: టెహరాన్ సమీపంలోవున్న ఒక గ్రామాన్ని పర్షియారాజు నిరాశ్రయులగా వున్న రయితులకు యిచ్చారు. ఇదివరలో ఆయన అనేక భూదానాలు చేశారు.

బయాక్సు ఫ్లెక్సిబుల్ షాఫ్టు ఎక్విప్‌మెంటు



అన్ని రకాల పైపుల బాయిలర్లు, ట్యూబులర్ ప్లాంట్లు ఎకనమైజర్లు ఎయిర్‌హీటర్లు. ఎవాపరేటర్లు. కండెన్సర్లు. ఓడలు. పవర్ స్టేషన్లు. ఆయిల్ రిఫైనరీలు. టెక్‌స్టయిల్. జూట్ & వులెన్ మిల్లులు. షుగర్ ఫ్యాక్టరీలు వగైరాలలోనిఅటువంటి ప్లాంటులన్ను డిస్కేలింగ్ చేయుటకు పరికరములతో దొరకును గ్రైండింగు, వైర్ బ్రషింగ్. డ్రిల్లింగ్. పాలిషింగ్. బ్రష్టుటీనివేయుట. పొండీలలో పిల్లింగు. మొదలైన వర్కు పాపు పనులకు దీనిని ఉపయోగింపవచ్చును.

ఫ్లోర్లు, బ్రష్‌లు

JAYEMS ENGINEERING CO.,
41, LINGHI CHETTY STREET, G.T. MADRAS.
BANGALORE, COIMBATORE, SECUNDERABAD, VIJAYAWADA.

ధారతదేశంపై దండెత్తగల సైనిక బలంగానీ, సాహసంగాని పాకిస్తాన్‌కులేదు, నెహ్రూ ఉద్ఘాటన

నుగుదానూర్, డిసెంబరు 22: కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఈ వేళ యిక్కడ 50 వేల మంది కూడిన సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియాతో యుద్ధం చేయ్యగల తాహతుగాని ధైర్యంగాని పాకిస్తానకు లేవనీ, జీవితవిధానకు ప్రాధాన్యం భారతీయులకు ఎంత బలం వుందో ఇ

టైప్రైటింగ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, డిసెంబరు 22: గతఅక్టోబరులో మదరాసు ప్రభుత్వం జరిపిన టైప్రైటింగ్ లోయర్; హయ్యర్; తెలుగు టైప్రైటింగ్ పరీక్షలలో వుత్తీర్ణులైనవారి నెంబర్లు:

టైప్‌రైటింగ - లోయర్ గ్రేడ్

1 4 6 18 20 22 24 26 33 34 45 50 59 61 65 77 80 81 83 86 90 92 94 119 20 23 24 28 30 32 34 35 39 43 44 46 48 61 62 66 69 71 72 79 79 80 98 202 3 44 45 50 55 59 62 68 73 75 82 85 91 304 11 27ఎ 28 32 37 40 51 53 59 69 70 73 79 94 95 97 టు 400 3 6 16టు 18 23 25 28-ఎ 28-బి 28-జి 28-ఎల్ 32 33 42 54 55 73 82 83 87 93 94 96 99 500 1 5 8 11 17 టు 19 25 టు 27 41 43 44 46 49 56 60 62 64-ఎ 66 69 74 83 84 92 603 9 10 14 16 30-ఎ 47 59 63 66 68 72 74 75 76 78 80 86 87 90 93 టు 95 704 6 7 9 11 13 20 22 23 25 36 49 54 64 67 69 70 76 77 79 82 టు 84 89 91 801 2 5 6 10 11 12 30 టు 33 40 44 51 55 57 59 60 64 66 73 75 76 79 81 83 89 95 96 903 8 16 ఎ 17బి 17సి 17కె 17పి 17క్యూ 17ఆర్ 17టి 17యు 17వి 17ఎక్స్ 17జడ్ 18 ఇ 18ఎఫ్ 25 26 28 30 31 37 టు 41 43 45 46 53 56 58 60 62 82 84 టు 88 91 92 99 1003 5 12 29 31 33 40 47 55 58 65 79 94 1100 7 16 టు 19 21 టు 25 30 31 34 టు 37 39 42 43 45 46 49 75 81 90 92 93 1209 16 20 28 35 48 టు 52 55 టు 57 62 టు 64 67 70 77 టు 79 86 90 91 1301 3 14 19 21 24 టు 26 49 50 టు 52 56 58 64 76 90 95 1400 9 18 28 టు 33 35 36 39 42 43 49 57 59 టు 61 65 76 79 81 82 89 టు 92 94 టు 1503 5 టు 7 18 24 27 29 టు 32 36 39 43 టు 45 47 50 53 55 59 టు 67 64 టు 66 68 70 73 74 77 78 1606 టు 8 11 టు 14 27 30 41 49 53 ఎ 58 63 66 68 69 73 74 76 77 79 టు 82 84 85 1702 13 15 24 27 30 టు 33 36 37 51 68 70 టు 73 77 80 84 88 93 1817 18 20 28 36 టు 39 41 టు 44 48 50 53 55 56 58 60 62 68 69 71 73 75 టు 77 79 టు 81 84 టు 86 88 టు 90 93 టు 1900 2 3 6 7 9 10 13 30 టు 33 37 టు 42 44 టు 54 56 58 టు 63 65 66 68 70 టు 73 76 88 90 94 టు 96 98 2008 13 టు 19 22 టు 25 28 30 32 34 36 టు 39 43 46టు 49 52 55 56 58 60 2106 7 8 11 టు 14 30 33 34 37 39 టు 41 43టు 48 50 51 55 టు 62 66 68 69 71 74 టు 76 78 82 85 టు 88 91 93 95 97 98 2239 40 42 టు 46 50 51 57 59 69 టు 75 77 టు 79 81 82 86 89 91 94 95 97 98 2310 12 14 17 19 20 44 46 టు 51 53 టు 58 61 టు 64 66 టు 69 71 89 టు 94 96 టు 98 2401 2 11 13 టు 21 37 38 40 టు 44 47 48 50 54 56 టు 59 61 85 86 88 92 93 95 97 2501 2 3 5 6 8 9 11 13 18 20 21 30 టు 33 35 38 40 టు 43 65 67 89 95 టు 99 2601 టు 4 6 8 11 టు 14 16 18 టు 20 42 50 51 53 56 57 59 టు 61 63 65 79 81 85 87 88 91 93 టు 95 97 టు 2700 2 24 25 28 29 35 38 40 41 43 46 47 49 53 54 58 టు 60 62 బి 88 97 2804 6 10 11 15 16 17 20 45 46 56 59 62 టు 64 70 74 2904 టు 14 17 29 32 37 39 42 43 45 48 50 52 53 72 78 82 84 88 90 92 3006 08 10 11 13 టు 16 18 22 24 25 27 28 46 48 54 73 86 87 89 91 టు 93 95 96 98 99 3100 3 టు 5 15 16 18 టు 22 29 టు 33 44 54 64 75 77 87 90 92 94 95 97 99 3200 4 42 43 49 టు 53 55 టు 57 59 60 87 91 టు 94 98 3302 4 6 7 9 19 21 48 49 51 52 54 59 74 75 99 3400 1 9 టు 16 19 టు 23 27 30 31 37 38 41 టు 45 48 టు 50 52 53 89 3502 టు 6 8 టు 14 16 17 25 టు 27 33 37 42 56 59 62 66 టు 68 85 టు 87 97 3610 15 17 టు 20 32 35 36 38 45 55 56 58 59 61 63 64 70 టు 72 78 94 3705 6 9 10 27 28 42 58 71 3805 11 టు 14 16 17 19 20 22 బి 59 61 63 74 88 95 3901 2 7 13 16 18 21 36 37 39 47 56 57 65 టు 67 69 76 77 83 4009 10 12 15 16 20 29 30 33 37 40 41 46 62 63 67 74 75 81 82 87 92 99 4100 13 15 17 19 20 22 25 31 టు 33 42 44 49 50 52 58 60 61 68 93 97 4201 6 8 10 21 టు 24 30 31 36 టు 39 43 45 50 51 62 69 71 72 88 89 90 92 93 96 97 4303 4 6 9 టు 11 14 16 24 28 టు 35 37 39 41 45 46 48 54 62 64 65 67 71 టు 73 75 76 80 81 83 టు 88 91 93 97 టు 99 4400 4 11 13 15 16 18 27 టు 31 34 40 టు 44 46 టు 48 54 టు 57 59 60 68 69 టు 71 74 75 77 78 80 96 99 4522 25 26 30 టు 32 35 40 45 48 టు 51 66 67 72 73 77 78 80 82 84 టు 86 91 93 4608 13 15 టు 17 19 27 29 32 34 టు 38 52 టు 54 57 59 63 68 74 77 80-ఎ 80-డి 84 85 91 4701 10 టు 13 15 టు 17 20 22 23 25 26 32 34 36 42 44 టు 48 55 58 టు 60 65 66 69 81 83 87 88 4818 టు 20 23 30 33 టు 35 37 39 42 45 48 టు 60 61 62 64 66 91 93 టు 4900 4 టు 9 12 17 28 50 53 54 57 58 62 63 79 80 98 99 5011 18 టు 29 32 33 35 38 టు 46 49 టు 55 57 టు 60 63టు 65 79 81 82 86 87 89 టు 92 94 97 5100 టు 3 5 8 9 11 18 32 49 50 54 55 59 61 టు 68 73 74 77 79 82 84 93 95 98 టు 5200 3 14 టు 16 22 29 33 టు 35 43 54 57 62 68 69 71 72 75 76 78 టు 80 84 85 87 88 89 91 93 టు 95 97 టు 5301 3 టు 5 7 8 50 52 53 61 63 టు 67 69 70 72 టు 76 78 79 82 టు 87 89 టు 93 98 టు 5400 2 3 5 24 28 టు 30 33 34 39 41 45 62 72 73 78 టు 81 86 87 93 టు 95 97 99 5500 టు 3 22 23 25 టు 27 28 34 48 68 టు 73 75 76 78 79 టు 80 83 92 93 95 98 98 5600 9 13 14 19 టు 21 23 24 26 29 31 టు 38 45 47 48 55 టు 57 60 62 66 67 70 76 77 85 92 97 99 5700 4 టు 7 14 15 34 58 టు 60 63 టు 65 73 74 80 84 టు 86 88 93 94 98 టు 5800 3 టు 5 12 14 35 36 41 48 టు 52 57 62 టు 64 68 70 71 73 75 83 92 93 5900 5 10 23 24 27 28 37 42 43 48 51 58 59 61 64 69 71 72 77 78 86 92 93 96 6007 8 9 21 22 28 47 51 53 57 58 62 64 90 6110 21 23 25 41 42 44 77 78 98 6201 5 7టు 9 19 36 37 42 48 56 టు 58 76 79 85 87 88 98 99 6310 టు 13 16 18 19 22 33 39 43 48 49 62 65 టు 68 81 6400 1 7 10 11 12 15 16 24 41 47 71 77 83 6501 14 16 18 20 22 27 32 టు 34 36 38 39 45 69 77 94 టు 96 99 6624 40 టు 42 44 45 49 51 56 67 68 70 86 87 6701 3 4 8 10 11 29 37 41 44 65 95 97 99 6801 3 5 టు 7 17 25 26 28 35 36 38 44 45 48 51 53 57 58 61 టు 63 65 71 టు 73 81 టు 85 88 టు 91 96 టు 99 6901 టు 3 5 7 13 22 25 27 టు 29 34 37 39 40 41 44 50 53 54 56 టు 59 64 టు 66 75 82 84 7009 17 టు 19 21 28 32 34 35 44 46 49 51 టు 56 60 65 67 69 టు 72 83 84 87 88 7103 4 6 9 18 30 31 36 38 41 42 44 58 టు 60 66 69 70 72 74 టు 78 81 85 టు 89 91 94 96 టు 98 7200 1 4 8 టు 10 12 15 టు 18 29 టు 33 35 టు 37 42 టు 47 58 60 టు 64 66 67 73 82 84 టు 86 88 90 టు 95 98 99 7303 5 10 27 30 32 40 42 43 45 46 50 52 58 60 61 62 65 68 71 72 74 75 84 86 87 97 టు 7401 3 4 6 7 10 11 14 31 టు 34 38 39 41 43 46 51 58 57 టు 60 62 63 65 టు 67 70 71 73 82 86 88 89 93 టు 95 7522 24 27 36 63 64 66 82 85 96 99 7603 11 15 17 20 టు 23 25 29 టు 33 41 42 49 50 52 53 58 59 61 63 67 69 79 91 94 95 97 7701 4 14 17 27 టు 30 40 41 47 51 57 59 60 69 70 76 78 81 83 7802 14 23 39 43 46.

టైప్‌రైటింగ - హయ్యర్ గ్రేడ్

17 54 57 70 114 15 55 59 209 33 40 71 95 టు 98 331 85 86 88 91 414 19 27-ఎ 66 502 3 51 54 79 81 626 99 719 55 71 74 816 18 23 36 38 58 68 72 904 68 1021 24 43 44 45 56 75 86 88 89 90 1109 58 87 1246 60 72 73 75 97 1331 38 66 73 83 87 89 1421 22 52 53 85 1508 9 10 11 22 93 1617 19 22 59 86 టు 88 94 టు 95 1738 60 76 85 1810 25 27 31 46 64 1919 78 79 81 టు 83 85 2061 62 64 68 టు 71 73 74 76 80 2116 17 99 2202 6 టు 8 10 12 14 టు 16 20 22 25 27 30 టు 33 63 90 99 2315 75 టు 77 79 80 84 85 2403 6 7 26 28 29 64 77 78 2546 48 49 51 52 55 టు 59 68 69 70 72 2622 23 26 29 32 టు 34 46 48 70 71 83 2704 5 8 19 20 64 67 టు 71 75 76 78 2824 30 31 78 79 81 85 90 2928 54 టు 57 59 60 62 63 96 98 3029 30 32 33 35 56 57 65 85 3107 9 12 69 3207 టు 9 14 18 22 24 టు 27 37 38 64 67 69 3325 28 టు 30 30 ఎ 33 35 62 64 66 68 3403 టు 5 56 టు 60 62 టు 66 68 69 71 72 75 76 78 టు 80 3519 20 34 57 3607 22 25 28 42 43 80 82 85 86 91 3720 24 31 33 73 95 3823 30 32 33 35 37 టు 41 44 45 45-ఎ 45-ఇ 45-హెచ్ 50 51 54-ఎ 75 97 3900 24 టు 26 29 34 58 87 90 టు 95 99 4005 26 44 54 56 68 70 79 84 93 94 4102 37 55 79 టు 81 90 91 92 4214 15 17 35 79 4318 9 56 57 77 78 4406 21 25 38 51 83 టు 85 88 89 4502 55 60 61 64 69 96 4621 22 42 44 48 66 93 99 4800 2 5 6 8 21 67 69 73 81 4921 టు 24 5012 67 68 70 72 5188 5201 4 7 47 5312 13 టు 17 19 20 25 26 29 31 32 54 60 5418 51 68 5566 87 88 5689 90 5713 18 39 42 43 46 49 68 5815 16 18 20 టు 23 55 78 80 5903 4 19 టు 21 34 6018 16 37 38 45 75 77 79 6104 17 టు 19 61 79 91 6200 22 23 26 టు 30 63 64 6300 27 టు 29 31 32 53 90 6408 39 42 72 90 6515 57 59 71 6621 91 6717 25 48 52 59 81 6831 40 6987 88 96 97 99 7000 2 3-ఎ 22 23 7111 16 47 7221 23 50 7353 69 80 91 7475 టు 77 79 7528 7637 44 54 7720 49 91 7812 28.

తెలుగు టైప్‌రైటింగ - లోయర్ గ్రేడ్

256 71 73 326 27 428 521 654 55 99 701 921.

తెలుగు టైప్‌రైటింగ్ - హయ్యరు గ్రేడ్

301 564 746 1388.

ఈ నెంబర్ల వారందరూ తమ తమ పరీక్షాకేంద్రాలలో 8-1-52 నుండి 12-1-52 వరకు జరిగే ఫీరల్ అండ్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసి వున్నది.

కాశ్మీర్‌పై ఢిల్లీలో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

గదా అనవసరమైన చిక్కులుకూడా ఏర్పడుతాయి. కాశ్మీరులోనుంచి సేనలను తొలగించుటకు భారత ప్రభుత్వమున్నూ పాకిస్తానున్నూ అంగీకరించినప్పటికీ, కాశ్మీరులోని నిజస్థితిని బట్టియు భూసైనికుల లక్షణములను బట్టియు 1952 జులై 15 తేదీ వరకు సైనిక నిష్క్రమణ సాధ్యపడదని గ్రాహాంగారు తెలిపినట్లుగా వ్రాశారు. దీనిని బట్టిచూస్తే భద్రతామండలి తిరిగి సమావేశమైనప్పుడు సైజెప్పిన రెండు ముఖ్యాంశములు విషయములోను ఇండియా పాకిస్తానులనుసమాధానపర్చుటకుప్రయత్నించవలసినవగా గ్రాహాంగారిని భద్రతామండలి కోరవచ్చును. ఆరెండు ముఖ్యాంశములు ఏవనగా ఏ మాత్రపు సైన్యాన్ని ఉభయదేశాలవారు అక్కడ ఉంచి మిగిలిన సైన్యాన్ని తొలగించవలెనో (2) జనవాక్య నిర్ణయాన్ని జరిపించేమ్యావత్తిని ఏ తేదీని నియమించవలెనో ఆ రెండు విషయాలలో ఉభయ రాజ్యాలకు సమాధానం కలిగేటట్లు చెయ్యాలి.

కాశ్మీరుకు సమితి తరఫున క్రొత్త సైనిక పరిశీలకులు

కాన్బెరా, డిసెంబరు 22: అయిక్యరాజ్య సమితి తరఫున కొందరు సైనికాధికారులు అచటి పరిశీలకులుగా నియమింపబడియున్నారు. వీరికి తోడ్పాటుగా మరికొంతమంది సైనికాధికారులు అదనంగా కాశ్మీరుకు ఆస్ట్రేలియానుంచి (సమితి తరఫున) పంపబడుచున్నారు. 8 మంది సైనికోద్యోగులు అదనంగా పంపబడుచున్నారని నేడు ఆస్ట్రేలియా విదేశాంగ శాఖవారు ప్రకటించారు. వీరు ఆస్ట్రేలియాలో సిడ్నీ రేవునుండి డిశెంబరు 29 తేదీని బయలుదేరుతారు. ప్రస్తుతము కాశ్మీరులో సమితి తరఫు సైనిక పరిశీలకులు 35 మంది ఉన్నారు. ఈ సంఖ్యను 65 వరకు హెచ్చించవలెనని సమితి తీర్మానించింది. అధికంగా నియమింపబడే 30 మందిన్నీ 9 రాజ్యాలనుంచి రప్పింపబడుతారు.

బ్రిటిష్ కామన్వెల్తు శాఖా మంత్రి అభిప్రాయం

లండన్, డిశంబరు 22: "కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ భారతదేశాలకు ఒప్పందం కుదర్చడానికి నేను ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా వున్నాను. మాంట్ బాటన్ రాయబార వర్గంతో నాలుగు సంవత్సరాల క్రిందట నేను భారత దేశమునుండి వచ్చినప్పటినుండి కాశ్మీరు సమస్యనా మనస్సులో మెదులుతూనే వున్నది" అని కామన్‌వెల్తు సంబంధాల మంత్రి లార్డు ఇస్మే కామన్‌వెల్తు విందులో ప్రసంగిస్తూ అన్నారు. కాశ్మీరు సమస్య శీఘ్రంగా పరిష్కారమయ్యే అవకాశం వున్నదా? అని అడిగగా గ్రాహాం నివేదిక విషయమై లార్డు ఇస్మే ఆదుర్దా వెలిబుచ్చి పరిష్కార మార్గాన్ని కక్షిదారులే నిర్ణయించుకోవాలిగాని అన్యులు బలవంతంగా నిర్ణయించి వీలులేదన్నారు.

కామన్‌వెల్తు నాయకులు తిరుచుగా కలుసుకొని సంప్రతింపులు జరపడం అవసర మవుచుంచేత జనవరి 15-న కామన్వెల్తు ఆర్థిక శాఖామంత్రుల సభను యేర్పాటు చేశారని ఇస్మే అన్నారు.

గానకళా పరిషత్తుల కర్తవ్యం

(1 వ పేజీ తరువాయి)

ఇతిరులకు దానినందివ్వగలడు. బ్రహ్మమును పొందగలడు.

"ఈ మార్గము ననుసరించియే మన కీర్తనాచార్యులు ఘోరతపస్సు చేసి నాదబ్రహ్మమును కీర్తించి, నాదోపాసనకు మనకు రాచబాటను నిర్మించినారు. రామభక్తుడైన త్యాగరాజు ఆ సుందరమోహనరూపమును భావించి కన్నులారకని, అనేక రాగరసమాలికలచే కీర్తించినారు. శ్యామూశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు దేవిని ఉపాసించి అపూర్వ కీర్తన రత్నములచే ఆమె నారాధించారు. ఇంకెందరో మహానుభావులు గొప్ప గొప్ప రచనలు చేసి తమ తనివితీర పాడినారు.

"ఇక సంగీతకళనుపోషించుభారము ప్రజలపైపడినది. ఉదాత్తము, మహామహోపేతము అయిన ఈ గానకళకు ప్రజలవల్ల ఎంత ఆదరము ఆపేక్షించదగునో అంతవరకు గ్రహించి, ప్రమాణము పడిపోకుండా పరిరక్షింపవలసిన భారము మనపైఉన్నది. ఇక్కడే గాన పరిషత్తుల కర్తవ్యముప్రాగాఢమై ఉన్నది. ప్రజలను ఆకర్షించుచూ, వక్రవంక గాయకులు ప్రమాణమును విడనాడకుండా ఉండునట్లు పరిషత్తులు కాపాడవలెను. రసజ్ఞులైనవారి నే పరిషత్తు సభ్యులుగా చేర్చుకున్నచో పరిషత్తులు ఒడుదుడుకులు లేక ప్రవర్ధమానమగుచు ప్రమాణముల నిలుపుటకు యత్నించగలవు."

అనంతరం ప్రొ॥ పి. సాంబమూర్తి గారు అరియకుడి రామానుజయ్యంగారిని అధ్యక్షస్థానమునకు ప్రతిపాదించుచూ గురుశిష్య సంప్రదాయమున వర్ధిల్లిన వారు అయ్యంగారనీ అరియకుడి భాణీ అన్నది ఏర్పడిపోయినదనీ, సంగీతలోకమున వారు అపూర్వ స్థానమును సంపాదించినారనీ అన్నారు. శ్రీరామానుజయ్యంగారు తమ గురుసంప్రదాయమును వివరించుచూ, మహోన్నతి చెందిన వెంకటసుబ్బయ్యగారు త్యాగరాజు శిష్యులనియు, వారికి పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు, వారికి పూచి శ్రీనివాస అయ్యంగారు గురుకులవాసము చేసిన వారనియు, అట్టి పూచి శ్రీనివాసఅయ్యంగారివద్ద కృతార్థుడ నైనవాడనని, త్యాగరాజుకుప్రత్యక్ష సంబంధముగల శిష్యకోటిలోనివారు తామునట తమ భాగ్యమనిరి. గాయకులు గురుశిష్య సంప్రదాయమును కాపాడవలెనన్నారు. గాంధర్వ కళాశాలబాలికలగానముతో సభ ముగిసింది.

కాశ్మీరునుండి సేనల ఉపసంహరణపై పాకిస్తాన్ భారతదేశాలవైఖరి

మధ్యవర్తి ప్రశ్నలకు ఉభయపక్షాల జవాబులు

పారిస్, డిసెంబరు 22: కాశ్మీరు నిస్సయీకరణ పథకంపై ఇండియా పాకిస్తానుకు అంగీకారం కుదరలేదని సమితి మధ్యవర్తి డాక్టర్ ఫ్రాంక్ పి. గ్రాహామ్ నేడుభద్రతామండలికి తెలియపరిచారు. (ఆయన సమర్పించిన నివేదికలో కొంతభాగం నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రచురింపబడినదైనది,

ఈసందర్భంలో ఇండియా, పాకిస్తానుల ప్రతినిధులతో పారిస్‌లో జరిపిన రాయబారాలు గురించి మండలికి తెలియపరుస్తూ డాక్టర్ గ్రాహామ్ తన నివేదికలో ఇలా వివరించారు: "పారిస్ సంభాషణలలో ఇండియాకు వేసిన ప్రశ్నలు ఇవి: (1) నిస్సయీకరణానంతరం పైలిసైట్ నిర్వహణాధికారిరాకకు ముందు కాశ్మీరులో 28,000 మంది భారత సైనికులు, 1000 మంది మిలీషియా వారు ఉండాలని ఇండియా సూచించినది. కాశ్మీరు నిస్సైన్యీకరణ ముగించి- ఒడంబడిక కుదుర్చుకునే ప్రయత్నంలో ఆ సైన్యాలను ఇంకా తగ్గించడానికి ఇండియా అంగీకరిస్తుందా? (2) డైన్యాలను ఇంకా తగ్గించడానికి తగినహామీలు ఇవ్వాలని భారతి ప్రతినిధికోరారు. (అ) 1951 సెప్టెంబరు 7 న సమితి మధ్యవర్తి ప్రతిపాదించిన 12 సూత్రాలపథకం ప్రాతిపదికగా ఒడంబడిక జరుపుకొనే పక్షంలో ఆ ఒడంబడిక సమితిగిన హామీగా పరిగణించడానికి ఇండియా అంగీకరిస్తుందా? (ఆ) లేకపోతే, సమితికి, ఇండియా, పాకిస్తాన్‌లకు అవసరమని తోచినంతమంది సమితి సైనిక పరిశీలకులను కాశ్మీరులో ఉండడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుందా? (3) సంస్థాన రక్షణకు, సంస్థానంలోని శాంతి భద్రతరక్షణకు మూడు పక్షాలవారికి అవసరమని తోచినంతకాలం సమితి సైన్యాలు కాశ్మీరులో ఉండడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుందా? (4) నిస్సైన్య కరణానికి ఇచ్చే గడువుకాలం ముగిసేలోగా పైలిసైట్ నిర్వహణాధికారిని అధికారిత్వా నియమించడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుందా?

పాకిస్తాన్ వైఖరి

"పైనాలుగు ప్రశ్నలకు వరుసగా పాకిస్తాన్ ఇచ్చిన సమాధానాలు ఇవి:- (1) యుద్ధవిరమణ సంధి సరిహద్దుకు ఇరువైపులా నాలుగేసి ఇన్‌ఫెంట్రీ బెటాలియనులు (అనుబంధ దళాలతో) ఉండాలి. లేక ఒక డివిజన్ సైన్యం (28,000 మంది సైనికులు) తన ఆక్రమణలో ఉన్న ప్రాంతంలో ఉంచాలని ఇండియా కోరే పక్షంలో పాకిస్తాన్ అక్రమిత ప్రాంతంలో 25,000 మంది ఆజాద్ కాశ్మీరు సైనికులు, 3,500 మంది గిల్గిట్, బాల్టిస్తాన్ స్కౌట్సు ఉండాలి. ఈ సైన్యాలు ఇండియా సైన్యాలకన్న అన్నివిధాలా బలీనమైనవి.

(2) తగినంతమంది సమితి సైనిక పరిశీలకులు కాశ్మీరులోఉండడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుంది. సమితి కాశ్మీరు సంఘం 1948 ఆగస్టు 13 న చేసినతీర్మానంలోని రెండవ భాగం క్లాజ్ తో (2) ననుసరించి, తనకు అవసరమని తోచినంతమంది సైనిక పరిశీలకులను నియమించే అధికారం సమితి ప్రతినిధికి ఉన్నది. (3) కాశ్మీరు ఉభయ ప్రాంతాలలో సమితి సైన్యాలు ఉండడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుంది. ఇండియా, పాకిస్తాన్‌ల సైన్యాలు సైదోలగేటట్లు చేయడానికి, ఉభయ సైనిక ప్రభుత్వాల సైన్యాల నిరాయుధీకరణ జరిగేటట్లు చూడడానికి ఈ చర్య దోహదమిస్తుంది.

(4) నిస్సైన్యకరణానికిఇచ్చేగడువు కాలం ముగిసేలోగా పైలిసైట్ నిర్వహణాధికారిని నియమించడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుంది. సాధ్యమైనంతి త్వరలో అట్టి నియామకం జరిగేటట్లు చూడడం అవశ్యకం. నిస్సైన్యంచేయడానికి ఇచ్చేగడువు కాలం మధ్యలో పైలిసైట్ నిర్వహణాధికారి నియమించాలని సమితి కాశ్మీరు సంఘం చేసిన తీర్మానంలో ఉన్నది. అతనుం గడువు కాలం ముగిసేలోగా అయినా ఆ అధికారిని నియమించాలి.

ఇండియా వైఖరి

"సమితిమధ్యవర్తి ప్రశ్నలకు ఇండియా ఇలా సమాధానం ఇచ్చినది:- కాశ్మీరు రక్షణ భ్యాత్త ఇండియాపై ఉన్నది. వాజూలంగాఇచ్చే హామీలు ఆధారంగా కాక, సంస్థానంలోని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే కాశ్మీరు భద్రతకు ఏర్పాట్లు చేయవలసి ఉన్నది. అందువల్ల ఎట్టి హామీలపైకాని సంస్థానంలోని భారతి సైన్యాలను పైన సూచించిన దానికన్న ఎక్కువగా తగ్గించడానికి వీలులేదు. పైగా సమితి కాశ్మీరు సంఘంలోగడ ఇచ్చిన హామీలను పాకిస్తాన్ పాటించలేదు. ఆ హామీలకు విరుద్ధంగా పాకిస్తాన్ ఇండియాపై యుద్ధప్రచారం కొనసాగించినది. ఆజాద్ కాశ్మీరు సైన్యాలను పెంపొందించినది. కాశ్మీరులో తన పరిస్థితిని ఇతోధికంగా బలపరచుకున్నది. అన్నిటికన్నా ప్రధానంగా కాశ్మీరులో జనవాక్య నిర్ధారణ జరపడానికి 1947 లో ఇండియా ఇచ్చిన హామీ పాటించకుండా కాశ్మీరుపై దాడి చేసినది. రెండు దాడుల ఫలితంగా కాశ్మీరు ప్రజల భద్రతకు భంగంకలిగినది. సంస్థానంలో శాంతి భద్రతలు పునరుద్ధరించి, ప్రజలకు స్థైర్య విశ్వాసాలు తిరిగి చేకూర్చడమే అత్యంత ప్రధానమైన విషయం.

అంచెలవారీగా నిస్సైన్య కరణం

"సమితి మధ్యవర్తికి సైనిక సలహాదారుగా వ్యవహరిస్తున్న జనరల్ డెవర్సు ఇండియా సైనిక సలహాదారులతో చర్చలుజరిపారు. ఆ చర్చల పర్యవసానంగా అంచెలవారీగా కాశ్మీరు నిస్సైన్య కరణం ముగించడం తప్పదని గోచరించినది. తదనుగుణంగా జనరల్ డెవర్సు కొన్ని తాత్కాలిక ప్రతిపాదనలు చేశారు. ఒడంబడికపై సంతకాలు జరిగిన 30 రోజులలోగా ఈ కార్యక్రమం సమాప్తం కావాలని ఆయన సూచించారు. ఆయన సూచనలరీత్యా మొదటి దశలో ఆజాద్ కాశ్మీరులో మూడు పాకిస్తాన్ డివిజన్లు, నాలుగు ఆజాద్ కాశ్మీరు డివిజన్లు ఉండవచ్చు.

ఇండియా సైనిక సలహాదారులు కొన్ని మరతులకు లోబడి జనరల్ డెవర్సు కార్యక్రమాన్ని ఆమోదించారు. నిస్సైన్య కరణానికి ఇచ్చే గడువుకాలం ముగిసేసరికి పాకిస్తాన్ ఆక్రమితి ప్రాంతంలో భారతిసైన్యాలు కాని, ఆజాద్ కాశ్మీరు సైన్యాలు కాని ఉండవనే ప్రాతిపదికపై ఇండియా సైనిక సలహాదార్లు కాశ్మీరులో ఉండే భారతి సైన్యాల ప్రమాణం సూచించిఉన్నారు. అయితే డెవర్సు సూచించిన విధంగా 30 రోజులలో ఆ కార్యక్రమం ముగియడం సాధ్యం కాదని గోచరించినది. గడువుకాలం పెంచడానికి జనరల్ డెవర్సు అంగీకరించారు.

ఇక సైనిక పరిశీలకుల విషయంలో ప్రస్తుతం ఇండియా ఆక్రమితిప్రాంతంలో ఉన్నవారి సంఖ్య సరిపోతుందనీ, ఆజాద్ కాశ్మీరులో 100 నుండి 150 మందివరకు సరిపోతారనీ ఇండియా సూచించినది. ఆఖరిదశే ముగియడానికి ఆజాద్ కాశ్మీరులోని పాకిస్తాన్ సైన్యాలు సైదోలగడము, ఆజాద్ కాశ్మీరు సైనికుల సంఖ్యను 6,000 వరకు తగ్గించడము జరుగవలసిఉన్నది. దీనికి మారుగా భారతి సైనికుల సంఖ్యను 7,000 వరకు తగ్గించడానికి ఇండియా అంగీకరించినది. ఆ దశే ముగిసేసరికి కాశ్మీరులో మిగిలిఉండే భారతి సైన్యాలను ఇంకా తగ్గించడానికి ఎంతమాత్రము వీలు లేదని ఇండియా సైనిక సలహాదారులు సూచించారు.

ఇండియా తన వ్యవహారంలో ఇంకా ఇలా తెలియపరిచినది.: 1951 సెప్టెంబరు 11 న భారతి ప్రధాని పంపిన లేఖలో ఉదహరించబడిన సైనికుల సంఖ్యను నుండి 7000 వరకు తగ్గించడానికి ఇండియా అంగీకరిస్తున్నది. సమాధానం కుదుర్చుటకు చేసిన ప్రయత్నంలో జనరల్ డెవర్సు ప్రతిపాదనలను పైన సూచించిన పద్ధతులలోబట్టి అంగీకరించవచ్చునని ఇండియా తెలియజేసిన మీదట కాశ్మీరు భద్రతకు గాను సంస్థానంలో ఉన్న సైన్యాల ప్రమాణానికి అనుగుణంగా నిస్సైన్య కరణానంతరం అక్కడ ఉంచే భారత సైన్యాల ప్రమాణం నిర్ణయించవలసి ఉన్నది. మరొకటి నిస్సైన్యకరణ పథకం ఇండియా పాకిస్తానుల సైన్యాలకు వర్తింపచేసే సంబంధించిన విషయం లోగడ సమితి కాశ్మీర్ సంఘం కాని, డాక్టర్ గ్రాహామ్ కాని సంస్థాన ప్రభుత్వానికి చెందిన మిలిషియా ప్రసక్తి తీసుకొని రాలేదు. నిస్సైన్య కరణ పథకాన్ని మిలిషియాలో ముడిపెట్టడానికి ఇండియా ఎంతమాత్రము సమ్మతించదు. భారతిసైన్యాలకు వారుగా సంస్థానంలో సమితి సయిన్యాలను ఉండడానికి ఇండియా అంగీకరించదు ఈప్రతిపాదనను ఇండియా మొదటినుంచి నిరాకరిస్తూనే ఉన్నది. జనవాక్య నిర్ధారణ జరపడానికి అనుకూలమైన పరిస్థితులు నెలకొన్న తరువాతికాని పైలిసైట్ నిర్వహణాధికారి నియామకం వల్ల ఎట్టి ప్రయోజనము లేదు. అందువల్ల ఆలోగా ఆయనను నియమించడానికి ఇండియా అంగీకరించదు

డాక్టర్ గ్రాహామ్ ద్వారా పాకిస్తాన్ ప్రతినిధి వేసిన ప్రశ్నలకు ఇండియా ఇచ్చిన సమాధానం ఇది:- పాకిస్తాన్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించే పక్షంలో 90 రోజులలో కాశ్మీరులోని సైన్యాలను ఉపసంహరించడానికి ఇండియా సంసిద్ధంగా ఉన్నది. భారతిసైన్యదళాలు మూడు మూల ప్రదేశాలలో ఉన్న కారణం చేత వాటిని ఉపసంహరించడంలో ఆలస్యం జరుగవచ్చు. సంస్థాన భద్రతకు అవసరమైన కనీస ప్రమాణంవరకు భారతి సైన్యాలను తగ్గించి, సాధ్యమైనంత త్వరితంగా వాటిని ఉపసంహరించడమే ఇండియాలక్ష్యం. ఈ విషయంలో ఇంతకన్న ఎక్కువ హామీలు ఇవ్వడానికి వీలు లేదు.

పాకిస్తాన్ సమాధానం

డిశంబరు 11 న పాకిస్తాన్ విదేశాంగమంత్రి సన్‌మహ్మద్ జఫ్రుల్లాఖాన్ పంపిన సమాధానంలో ఇలా ఉన్నది:- నిస్సైన్యకరణానికి ఇచ్చే గడువుకాలం ముగిసే సరికి ఉండే సైన్యాల ప్రమాణంపై సమితి మధ్యవర్తి చేసిన సూచనలను పాకిస్తాన్ అంగీకరిస్తున్నది. పైలిసైట్ నిర్వహణాధికారిని నియమించే నేడు విషయంలో మధ్యవర్తిచేసిన సూచనమకూడా పాకిస్తాన్ అంగీకరిస్తున్నది. రెండుదశలలో కాని, ఒకేదఫాకాని నిస్సైన్యకరణం ముగించటానికి పాకిస్తాన్ లోగడ అంగీకరించినది. ఇప్పుడుకూడా పాకిస్తాన్ అందుకు ఒడంబడుతుంది. నిస్సైన్య కరణం విషయంలో జరుగుకునే ఒడంబడికపై ఏర్పడే తగాదాలను సమితిమధ్యవర్తినిర్ణయం ద్వారా పరిష్కరించుకోవాలని మాత్రమే పాకిస్తాన్ కోరుతున్నది. ఆయావిభేదాల పరిష్కారంలో మధ్యవర్తి నిర్ణయాన్ని ఉభయపక్షాలు పాటించాలి. ప్రతిష్టంభనలు తొలగించుకొనడానికి అంతకన్న గత్యంతరం లేదు.

ఇండియా పైన్యాలు పాకిస్తాన్‌పై దురాక్రమణకు పూనుకొనలేదని భారతి ప్రధాని సెప్టెంబరు 11 లేఖలో అన్నారు. అయినా భారతి సాయుధ బలాలలో నూటికి 90 వంతులవరకు గత 6 మాసాలుగా పాకిస్తాన్ సరిహద్దులలో సమీకరింపబడి ఉన్నవి. ఇది పాకిస్తాన్ భద్రతకు భంగకరంగా ఉన్నది. జనవాక్య నిర్ధారణ జరపడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడేటట్లు చేయడానికి ఇండియా ఇంతవరకు ఎట్టిచర్యలు జరపలేదు. పైగా అంతర్జాతీయ ఒడంబడికలను భద్రతామండలి అభ్యర్థనలను పాటించనుండా కాశ్మీరులో రాజ్యాంగ పరిషత్తును సమావేశ పరిచినది. 90 రోజులలో తన సైన్యాలను ఉపసంహరించే విషయమై ఇండియా ఎట్టి హామీ ఇవ్వలేదు. పైగా ఎంతసైన్యాన్ని కాశ్మీరులో

దక్షిణ రైల్వే
నోటీసు

వ్రాయబడని (క్లాంప్) క్యాష్‌రసీదు పోయింది.

కుంభకోణాలు పస్లయి చేయబడిన నం. 368 క్యాష్ రసీదు పుస్తకంలోని నం. 93 పాలియాయెక్క వ్రాయబడని రికార్డుఫాయిల్ కనబడుటలేదని రిపోర్టు చెయ్యబడింది.

93/368 నంబరు కలిగిన ఏ క్యాష్ రసీదుఫారముగాని పుచ్చుకొన్న మనిషి దని ప్రజలను హెచ్చరించుచున్నాము.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

అమ్మకము

"బ్లాక్‌హాక్" జె. పి. టైప్ 10/14 హెచ్. పి. ఆయిల్ ఇంజను, ఓ.పి. టైప్ 20/22 హెచ్. పి. ఆయిల్ ఇంజను, లిస్టర్ 8 హెచ్. పి. మరియు 10/12 హెచ్. పి. వర్టికల్ ఆయిల్ ఇంజన్లు, "వెండ్యువర్-పారిస్" 8 హెచ్. పి. వర్టికల్ ఆయిల్ ఇంజను. వివరములు: వి.యస్. నటరాజన్ అండ్‌కో, 7. కొండిచెట్టివీధి, మద్రాసు 1.

బహిరంగ వేలము

దిగువ తెల్పిన వివరములు గల మలబార్ స్పెషల్ పోలీసు వారి చెడిపోయిన లారీ యం.డి.యం. 2227, విజయవాడలో మలబార్ స్పెషలు పోలీసు చేస్ కాంప్ వద్ద 19-1-52 నేడి ఉ. 11 గంటలకు బహిరంగ వేలమున తిరిగి అమ్మబడును. అమ్మకము, విజయవాడలో మలబార్ స్పెషల్ పోలీసు అసిస్టెంట్ కమాండెంట్ గారిచే జరుపబడును, మద్రాసులోని ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్‌పోర్టు కంట్రోలరు గారిచే ఖాయపరచుటకు లోబడి యుండును.

అత్యధిక మొత్తమునకు పాట పెట్టిన వారు, పాట ముగిసిన తక్షణమే అమ్మకపు మొత్తమున 25% ధరావతు చేయవలెను. అమ్మకమును నిర్వర్తించి, బండిని డెలివరీ తీసుకు సదరు ప్రదేశమునుండి తీసికొని వెళ్లవలసినదిగ ఈ ఆఫీసు కు తెలియజేసిన మీద సమాచారము చేరిన ఏడు దినములలోపున పాట పాడినవారు అట్లుచేయని పక్షమున ధరావతు మొత్తము ప్రభుత్వమునకు దఖలు పడును, పాట పాడినవారు బండిని తిరిగి అమ్మబడవలన కలుగు నష్టమును భరించవలెను. మద్రాసులోని ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్‌పోర్టు కంట్రోలరు ఖాయపరచినమీదటను, పూర్తి ఖరీదును, రూపాయికి మూడు దమ్మిడీల చొప్పున అమ్మకపు పన్ను చెల్లించినమీదటను మాత్రమే బండి విడుదల చేయబడును.

వివరములు

పోలీసు వాక్ - షెవర్‌లెట్ - 1943 ఇంజను ఫ్రెస్సిస్ - ఆర్ డీజరోగ్రేస్ చేదంతర్ ఎస్. కృష్ణమూర్తిచెట్టి యూర్ 8 ఆంగ్లమున వా॥.

ము॥ 12-30 తె. వి. నంజుండయ్య 1 సుమారామంతి జానపద గీతం వివాహము ఏతి షాద్యస్టిల్ ప్రసంగము ఎమ్. మైదిలి పెండ్ పాట సౌందర్యసారస. విరాడబరము ప్రసంగము పి. విజయలక్ష్మి 1.30 గీతమంజరి (రి) జి. రామనాథన్ హార్మోనియం తె. పి. డే. 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి) ఎం కె. త్యాగరాజభాగవతర్ పి జి. కృష్ణపేణి పంపాడ్ 2 తమిళములో వా॥ 2-10 మద్రాసు (బి) వరె 4 మద్రాసు (ఎ) వరె 4 30 పాశ్చాత్యవాద్య సంగీతము (రి).

సా॥ 5-30 చిత్తూరు గోపాలకృష్ణ - వయోలిన్ 6 ఆంగ్లమునవా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా॥ (ఆంగ్లమున) 6-20 తె. సి. సుబ్రహ్మణ్యం 7 తిరైగానం (రి) రత్నకుమార్ వవళక్కొడి హనుమాన్ అంపాసాయిర్ 7-15 తమిళము లో వా॥ 7-30 సంగీతం సాహిత్యము తమిళమున ప్రసంగము 7.45 సంగీత ఉత్సవమట్టములు (స్టూరి) 9 ఆంగ్లమున వా॥ 9-10 హిందీపాఠం 9-30 రాంకీబ్రాడ్‌కాస్ట్ మద్రాసు మధ్యప్రదేశల పోటీ నేటి అటసమీక్ష పి. ఆనందరావు. 9.40 మద్రాసు (బి) (బి) వరె 10 వాద్యసంగీతము (రి) 10-30 ముగింపు.

మ ద్రా సు (బి)

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 ఉదయగానము (రి) రాజం పుష్పవనం టి. మూర్తికుమారి 7-30 మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) అపూర్వ నజోదయులు స్వన్నసుందరి బోణ విద్య సాత్రియా 1.30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలిం సంగీతం (రి) ఎమ్. ఎమ్ మరియప్ప కె. ఆర్. రామస్వామి నళినీజయవంత్ 1.50 తెలుగునవా॥ 2 పారంగి విద్వాంసుడు 2 15 ఎమ్. వెంకటస్వామిరాజు గోటువాద్యం 4 భూం సుగళంఆర్. జయలక్ష్మి 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5 30 మద్రాసు (ఎ) వరె 6 20 సాయం సంగీతం (రి) కమలా తైలనాథన్ ఎమ్. ఎస్. కమలాదేవి 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి రచన నిర్వహణ ఎస్ సి. ఎస్. నరసింహమూర్తి ఒడిసిండ వసువు జానపద గీతం విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగులో వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గోపీగానము 7-30 సంగీత సాహిత్యము ప్రసంగము ఎన్. సి. పార్థసారథి 7 45 మద్రాసు (ఎ) వరె 9-15 తమిళ నాటకం 9 30 మద్రాసు (ఎ) వరె 9.40 సంగీతోత్సవ ఘట్టములు 10-30 ముగింపు.

హై ద్రా బా డ్

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 నేటి కార్యక్రమ సమీక్ష తెలుగు, హిందీ 7-20 శ్రీమతి పంగీతము 7-50 బసవరాజు అప్పారావు గేయములు (రి) 8 ఆంగ్లమున వా॥ 8-15 భాగవతుల లలిత 8 30 గజానంద్‌సింగ్ 8.45 జహాంగీర్ షరీఫ్ 9 ఉర్దూలో వా॥.

ము॥ 12-30 రాసోంకా దర్బార్ (రి) 12 50 మహారాష్ట్రమున వా॥ 1 పారంగి (రి) 1-10 సంగీతమధుర (రి) 1 20 వయోలిన్ (రి) 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5.30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 అమానుల్లాఖాన్ 6 45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7.15 గ్రామసీమ అనంతరయ్యత్ర నాటక రచన 'శ్రీశ్రీ' విశేషాలు మార్కెట్‌రధలు వాతావరణము 7-45 కన్నడమున వా॥ ర ఉర్దూలో వా॥ 8-15 ఏసుక్రీస్తు జీవితము ప్రసంగము రెవరెండ్ ఎం. విద్యానందం 8.30 ప్రార్థన కార్యక్రమము 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9.30 తక్షమీరా హరికథా కాలక్షేపము బండవల్లి భానుమూర్తి భాగవతర్ 10-15 ముగింపు.

కాంగ్రెసు అభ్యర్థులకు
కారు ప్రమాదం
ఎవరికీ ప్రాణాపాయం లేదు

భీమవరం, డిసెంబరు 21: భీమవరం నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న వత్సవాయి తిరుపతిరాజు తన సహచరులైన కె. దయానందరాజు, కె. కొండారావు, సేని ప్రసాదరావు గారలతో కలసి జీపులో ప్రచారానికి బయలుదేరారు. 19వ తేదీన కూనవరం పైపుగా వెళ్లే నోర్డ్సుపంబడి 24వ మైలు వద్ద వారిజీపు, పోలీసువారి మోటారు బండికి ఢీకొన్నది. తిరుపతి రాజుగారికి స్వల్పగాయాలైనవి. మిగతా వారు గాయపడకుండా బయట పడినట్లు గాను. ఆయన విశ్రాంతికోసం రాజమండ్రికి తిరిగి వచ్చారు. మిగతా వారు ప్రచారం నాగిస్తున్నారు. గౌరిదేవి పేట పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగారు, యీ ప్రమాద కారణంనురించి దర్యాప్తుచేస్తున్నారు. (స్వ. వి.)

ప్రత్యేక వివాహముల చట్టం క్రింద 1950/51 లో 888 వివాహములు జరిగాయి. ఇండియన్ క్రిస్టియన్ వివాహములు చట్టం క్రింద 196 యూరోపియన్ ఆంగ్లో ఇండియన్ వివాహములు, 10,977 భారతి క్రిస్టవ వివాహములు జరిగాయి. 1899 సం॥ పు జనన మరణముల రిజిస్ట్రేషన్ యూనిక్రింద 1950-51 లో జననం నమోదు కాలేదు. 8 మరణములు రిజిస్టరు అయ్యాయి.

రేడియో
డిసెంబరు 25 మంగళవారం
విజయవాడ

ఉ॥ 7 తెలుగులో వా॥ 7.15 మద్రాసు (బి) వరె 7.30 మద్రాసు (ఎ) వరె 8 ఇంగ్లీషులో వా॥ 8.15 ప్రసార సమాప్తి.

మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1.50 తెలుగులో వా॥సా॥ 4 చిత్రవాణి (రి) వరలక్ష్మి. బృందము పి. జి కృష్ణపేణి పి నాగేశ్వరరావు మందారి ఎస్ వి. వెంకటరామన్ పంటపాల బాలసర్వత్తి పి. లీల బృందము ఎమ్ ఎల్. వసంతకుమారి మహమ్మద్‌రఫీ బుర్రీలీలతామంగేష్‌కర్.

సా॥ 5-30 అన్నవరపు రామస్వామి వయోలిన్ 6 చిత్రవాణి (రి) భానుమతి. ఘంటసాల ఘంటసాల వి. నరిశ 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6.20 గీతమంజరి (రి) ఎస్. రాజేశ్వరరావు పి నాగేశ్వరరావు ఆర్. జానకి స్వతి 6-30 గ్రామస్థుల కార్యక్రమం మద్రాసు (బి) వరె 7 తెలుగులో వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం మద్రాసు (బి) వరె 7-30 సంగీత కళ 7-45 క్రిస్టమస్ ప్రాముఖ్యము కానన్ కె. ఆరమ్ 8 సంగీతోత్సవ ఘట్టములు (స్టూరి) మద్రాసునుండి రిలే 9 ఇంగ్లీషులో వా॥ 9-30 మద్రాస్ వరె 9 40 సంగీతోత్సవ ఘట్టములు (స్టూరి) మద్రాసునుండి రిలే 10-30 ముగింపు

మ ద్రా సు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళములో వా॥ ఇంజనీరింగ్ పదంబర ఎస్. కృష్ణమూర్తిచెట్టి యూర్ 8 ఆంగ్లమున వా॥.

ము॥ 12-30 కె. వి. నంజుండయ్య 1 సుమారామంతి జానపద గీతం వివాహము ఏతి షాద్యస్టిల్ ప్రసంగము ఎమ్. మైదిలి పెండ్ పాట సౌందర్యసారస. విరాడంబరము ప్రసంగము పి. విజయలక్ష్మి 1.30 గీతమంజరి (రి) జి. రామనాథన్ హార్మోనియం కె. పి డే. 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి) ఎం కె. త్యాగరాజభాగవతర్ పి జి. కృష్ణపేణి పంపాడ్ 2 తమిళములో వా॥ 2-10 మద్రాసు (బి) వరె 4 మద్రాసు (ఎ) వరె 4 30 పాశ్చాత్యవాద్య సంగీతము (రి).

సా॥ 5-30 చిత్తూరు గోపాలకృష్ణ - వయోలిన్ 6 ఆంగ్లమునవా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా॥ (ఆంగ్లమున) 6-20 కె. సి. సుబ్రహ్మణ్యం 7 తిరైగానం (రి) రత్నకుమార్ వవళక్కొడి హనుమాన్ అంపాసాయిర్ 7-15 తమిళము లో వా॥ 7-30 సంగీతం సాహిత్యము తమిళమున ప్రసంగము 7.45 సంగీత ఉత్సవమట్టములు (స్టూరి) 9 ఆంగ్లమున వా॥ 9-10 హిందీపాఠం 9-30 రాంకీబ్రాడ్‌కాస్ట్ మద్రాసు మధ్యప్రదేశల పోటీ నేటి అటసమీక్ష పి. ఆనందరావు. 9.40 మద్రాసు (బి) (బి) వరె 10 వాద్యసంగీతము (రి) 10-30 ముగింపు.

మ ద్రా సు (బి)

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 ఉదయగానము (రి) రాజం పుష్పవనం టి. మూర్తికుమారి 7-30 మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) అపూర్వ నజోదయులు స్వన్నసుందరి బోణ విద్య సాత్రియా 1.30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలిం సంగీతం (రి) ఎమ్. ఎమ్ మరియప్ప కె. ఆర్. రామస్వామి నళినీజయవంత్ 1.50 తెలుగునవా॥ 2 పారంగి విద్వాంసుడు 2 15 ఎమ్. వెంకటస్వామిరాజు గోటువాద్యం 4 భూం సుగళంఆర్. జయలక్ష్మి 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5 30 మద్రాసు (ఎ) వరె 6 20 సాయం సంగీతం (రి) కమలా తైలనాథన్ ఎమ్. ఎస్. కమలాదేవి 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి రచన నిర్వహణ ఎస్ సి. ఎస్. నరసింహమూర్తి ఒడిసిండ వసువు జానపద గీతం విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగులో వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గోపీగానము 7-30 సంగీత సాహిత్యము ప్రసంగము ఎన్. సి. పార్థసారథి 7 45 మద్రాసు (ఎ) వరె 9-15 తమిళ నాటకం 9 30 మద్రాసు (ఎ) వరె 9.40 సంగీతోత్సవ ఘట్టములు 10-30 ముగింపు.

హై ద్రా బా డ్

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 నేటి కార్యక్రమ సమీక్ష తెలుగు, హిందీ 7-20 శ్రీమతి పంగీతము 7-50 బసవరాజు అప్పారావు గేయములు (రి) 8 ఆంగ్లమున వా॥ 8-15 భాగవతుల లలిత 8 30 గజానంద్‌సింగ్ 8.45 జహాంగీర్ షరీఫ్ 9 ఉర్దూలో వా॥.

ము॥ 12-30 రాసోంకా దర్బార్ (రి) 12 50 మహారాష్ట్రమున వా॥ 1 పారంగి (రి) 1-10 సంగీతమధుర (రి) 1 20 వయోలిన్ (రి) 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5.30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 అమానుల్లాఖాన్ 6 45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7.15 గ్రామసీమ అనంతరయ్యత్ర నాటక రచన 'శ్రీశ్రీ' విశేషాలు మార్కెట్‌రధలు వాతావరణము 7-45 కన్నడమున వా॥ ర ఉర్దూలో వా॥ 8-15 ఏసుక్రీస్తు జీవితము ప్రసంగము రెవరెండ్ ఎం. విద్యానందం 8.30 ప్రార్థన కార్యక్రమము 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9.30 తక్షమీరా హరికథా కాలక్షేపము బండవల్లి భానుమూర్తి భాగవతర్ 10-15 ముగింపు.

కాంగ్రెసే శాంతిభద్రత
తల కాపాడగలదు
కాంగ్రెసుకే ఓటిమ్మని
కళా వెంకట్రావుగారి విజ్ఞప్తి

అమలాపురం, డిశెంబరు 21: గౌ॥ కళా వెంకట్రావుగారు, తాము పోటీ చేస్తున్న అమలాపురం నియోజకవర్గంలోని, క్రొపచింతలపూడి, క్రొప, సుమ్మిడివరం, రాజవొలెం, పలివెల గ్రామాలలో ప్రచారముజరిపి, రాత్రికి అమలాపురం తిరిగివచ్చారు.

ఉదయం క్రొపచింతలపూడి, క్రొప, గ్రామాలలో వాణిజ్య జగ్గరాజుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో వెంకట్రావుగారు ఉపన్యసిస్తూ, పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన, దేశంలో శాంతిభద్రతలను కాపాడుకలిగేది కాంగ్రెసు బక్కటే నని, దేశదేశాలలో ప్రఖ్యాతి, పరపతికల నెహ్రూను, ఆయన నాయకత్వంక్రిందనడిచే సంస్థను తిరిగి అధికారంలోకిపంపి, పంచవర్షప్రణాళికలు అనులు జరిపేందుకు తోడ్పడండి" అని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు.

రాజమండ్రి నియోజక వర్గంనుంచి ప్రజాసభకు పోటీచేస్తున్న శ్రీమతి దుర్గాబాయమ్మగారు ముమ్మిడివరంలో వెంకట్రావుగారి బృందాన్ని కలుసుకున్నారు. అచట, కొకరపూడిబుచ్చి కృష్ణంరాజుగారి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగినది. సభకు 4 వేల మంది హాజరైనారు.

వెంకట్రావుగారు సభలో ఉపన్యసిస్తు, కాంగ్రెస్సులు చిహ్నంగాగల కాంగ్రెసు పెట్టెలలో ఓటు వేయండి అని విజ్ఞప్తిచేశారు. ప్రత్యర్థిపార్టీల ప్రచారాన్ని విమర్శిస్తూ తాను ప్రభుత్వంలో ఉండగా యే కొద్ది మంచిపనైనా చేసి ఉంటే, అది యీ డెబ్బాక్ చేశానని వివరించాడు.

"రష్యాలాంటిదేశాలలో మాదిరిగా కాంగ్రెసు ప్రభుత్వం నియంతృత్వాధికారం స్వీకరించలేదు. రష్యాలో పోటీ చేయాలంటే కమ్యూనిస్టుగానే పోటీచేయాలి. ఇక్కడో ఎవరుపడితే వారి పోటీచేయవచ్చు. రష్యా మార్గాన్నే అనుసరించిఉంటే, నెహ్రూ నోట్లెమ్మని మిమ్మల్ని అర్థించే పనే ఉండేదిగాదు. ప్రజలకు వోటింగుహక్కు చలాయించవలసిన అవసరంగూడా కలిగేదిగాదు. కాని పండిట్ నెహ్రూ విశాలదృష్టికలవ్యక్తి. అందుకనే మనయోజనలందరికీ వోటింగు హక్కు కల్పించారు."

శ్రీమతి దుర్గాబాయమ్మగారు ఉపన్యసిస్తు, కమ్యూనిస్టులను నిశితంగా విమర్శించారు. శాసనసభ నియోజకవర్గాలు ఏడింటిలోను, పిదింటిలో పర్యటించానని, యింకా అమలాపురం రాజోలు మిగిలి ఉన్నాయని ఆమె చెప్పారు

వాణిజ్యపు జగ్గరాజుగారు ప్రసంగిస్తు ప్రజలకు ముఖ్యంగా, హరిజనులకు, శెట్టిబలిజలకు కాంగ్రెసు ప్రభుత్వం చేసిన మేళ్లనువివరించారు. కాంగ్రెసు అభ్యర్థులకు వోట్లిచ్చి గెలిపించుట వారి ముఖ్య కర్తవ్యమని హెచ్చరించారు.

అమలాపురం న్యాయవాది డి. వి. కృష్ణరావు, శెట్టిబలిజలంతా కాంగ్రెసుకే వోటు చేయాలని కోరుతూ, రంగూన్‌నుంచి శెట్టిబలిజవాయకుడు గుత్తుల సూర్యనారాయణ పంపిన లేఖలను తింతి సందేశాలను సభలో చదివారు. పెద్దాపురం గ్రామస్థుడు వ్యాఘ్రప్ప మాట్లాడుతూ, 60 సంవత్సరాలుగా దేశంకోసం అనేక యిడుములనుభవించిన కాంగ్రెసు సంస్థనుండి కృపలాని, ప్రకాశంగారలు వైదొలగడం విచారకరమని, వారి రిప్పటికైనా కాంగ్రెసులో చేరడానికి తిరుణం మించిపోలేదని అన్నారు. (స్వ. వి.)

సుస్థిర ప్రభుత్వాన్ని స్థాపించ
గలది కాంగ్రెస్ ఒక్కటే

విజయనగరం, డిశంబరు 16: "రాష్ట్రంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీలన్నిటిలోకి కాంగ్రెసు ఒక్కదానికిమాత్రమే ప్రభుత్వాన్ని స్థాపించబలం వుంది. తెనుపార్టీ అభ్యర్థులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినా కూడా ప్రభుత్వం స్థాపించే మెజారిటీ తెనుకివుంటుందని ఏ పార్టీ అయినా ఓటర్లకు హామీ ఈయగలదా?" అని విశాఖజిల్లాబోర్డు, విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి బుచ్చిఅప్పారావుగారు ఇక్కడ కుమిలిగ్రామంలో జరిగిన పెద్దసభలో ఉపన్యసిస్తూ "నేను కాంగ్రెసు అధికారంచేపట్టేదకల్లా కాంగ్రెసుపయికి ఇన్నిపార్టీలు ఎగపడడానికి కారణం ఏమిటి? ప్రజాసేవ కోసమా, పదవీ వ్యామోహం చేతినా? అని ప్రశ్నిస్తున్నాను. దేశంలో ఇన్నిపార్టీలకు స్థానం లేదు. దేశంలో రెండే రెండు పార్టీలకు స్థానంవుంది. కాంగ్రెసు-కమ్యూనిస్టు పార్టీ. ప్రజలు తెనుపమస్యలను హింసద్వారానూ, దౌర్జన్యంద్వారానూ సాధించుకోవలసివస్తే కమ్యూనిస్టుపార్టీని ఎంచుకోండి, లేక మన అభివృద్ధి అహింసద్వారానూ, సక్రమమార్గాల ద్వారానూ సాధిద్దామంటే కాంగ్రెసునే ఎన్నుకోండి. దేశంలో ఇతరపార్టీలన్నీ ఎందుకూ పొందని పార్టీలుమాత్రమే." అని శ్రీ అప్పారావుగారు అన్నారు. సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి, కసిరెడ్డి పాపయ్య, సింగంపెట్టి, సత్యనారాయణ, నీలాపు సూర్యనారాయణరెడ్డి, రామస్వామిరెడ్డి మొదలుగువారు హాజరయ్యారు.

ఉపన్యాసాన్ని ముగిస్తూ, తెనలోని అధికత్వాన్, మంచితెనం చూచి తనకి ఓట్లు ఈయవలదని, కాంగ్రెసుపయినా, నెహ్రూ నాయకత్వంలోనూ నమ్మకం వున్నయెడల మాత్రమే తనకి ఓటు ఈయవలసినదిగా అర్థించారు. స్వ. వి.

'కాంగ్రెసు విజయానికి
తోడ్పడండి'
జగ్గయ్యపేట నియోజకవర్గపు
ఓటర్లకు శ్రీ కూర్మయ్యవిజ్ఞప్తి

జగ్గయ్యపేట, డిసెంబరు 19: ఆంధ్ర హరిజన నాయకుడు, దని నియోజకవర్గపు రిజర్వుడు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి అయిన వేముల కూర్మయ్యగారు గతిరాత్రి యినట బైకిక్కుబజారులో దోరెపల్లి లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ, యీ ఎన్నికలలో ఓటరంతా కాంగ్రెసు విజయానికి తోడ్పడాలనివిజ్ఞప్తి చేశారు.

కూర్మయ్యగారు తెను ఉపన్యసంలో, కమ్యూనిస్టుల రాక్షసకృత్యాలను గర్హిస్తూ, ఆ రాక్షసకృత్యాలను ఎరికట్టు ప్రయత్నములో, అమాయక ప్రజలుగూడా బాధలపాలు గావలసి వచ్చినదని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీవారు సాగించిన దోపిడీలో, పార్టీలో కొందరు ధనవంతులైనవారిని బెదిరించి వారి తీరుతుందని, నూటికి 40 మంది ఆంధ్రులు ఉన్న వెంకల్పట్టా జిల్లాకు లాభిస్తుందని చెప్పారు.

సభలో గెల్లా కేశవరావు, జగ్గపేట నియోజక వర్గపు కాంగ్రెసు అభ్యర్థి బండి తిరుపతియ్యగారలు ప్రసంగిస్తు కమ్యూనిస్టు దురంతాలను గర్హించారు.

హరిజనులకు విజ్ఞప్తి

గుడివాడ, డిసెంబరు 19: స్థానిక పురపాలకసంఘసభ్యుడు రామల్చి చివరత్నింగారు, యీ ఎన్నికలలో హరిజనులు యావన్మంది కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ యీ దినన విజ్ఞప్తి చేశారు.

"మనకు కాంగ్రెసు ప్రభుత్వము నూతన రాజ్యాంగంలో అనేక ప్రత్యేక సౌకర్యములను కల్పించింది. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో, హరిజనవిద్యార్థులకు ఉచిత భోజన హాస్టళ్ళు యేర్పాటు చేసింది. ఉచిత విద్యాసౌకర్యం కల్పించింది. అనేక మంది హరిజన విద్యార్థులను, ఉన్నతి విద్య నిమిత్తం విదేశాలకు పంపింది. కొన్ని ఉద్యోగాలలో సవర్ణ హిందు పులకంటె మనకే యెక్కువ అవకాశం యిచ్చింది. కాన యీ సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, పండిట్ నెహ్రూ నాయకత్వమును బలపరుస్తూ, మీ పవిత్రమైన ఓటును కాంగ్రెసు అభ్యర్థులకే యివ్వాలని నా మనవి.

నిన్న మొన్నటి దాకా కేంద్ర ప్రభుత్వంలో ఉండి, బయటకువచ్చిన అంబేద్కర్ వైఖరిని, ఆయన ప్రచారాన్ని, చినరత్నింగారు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసుకే ఓటు: కృష్ణాజిల్లా
ముస్లిం నిర్ణయం

గుడివాడ, డిశంబరు 19: మొన్న సాయంత్రం ఆదానీ పాహెబ్ గారి అధ్యక్షతన కృష్ణాజిల్లా ముస్లింల సభ జరిగినది. యం. అన్సారీగారు, తెను ప్రారంభోపన్యాసంలో, కాంగ్రెసు సాధించిన పనులను వివరించి, యీ ఎన్నికలలో ప్రతి ముస్లిము, కాంగ్రెసుకే ఓటు చేయాలని చెప్పారు.

నులాం హుస్సేన్ గారు ప్రతి పక్షాలను గురించి మాట్లాడుతూ, పదవీ వ్యామోహంతో కృషిక్ లోక్ పార్టీ యేర్పడిందని, సోషలిస్టులు చెప్పేదంతా, వారు ఆచరణపెట్ట గలిగేదిగాక, ఎన్నిక ప్రచారంకోసం ఉద్దేశింప బడినదేనని, కాబట్టి ముస్లింలంతా కాంగ్రెస్ నే బలపర్చాలని చెప్పారు. గౌస్ గారు మాట్లాడుతూ, కమ్యూనిస్టులు యిస్లాం మతివిశ్వాసకులని అన్నారు. మజహల్ ఉస్సేన్, డా॥ కె. యం. ఇనయతుల్లా గారలు మాట్లాడిన అనంతరం, ఎన్నికలలో కాంగ్రెసును బలపరచుటకు సభవారు ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారు. (స్వ. వి.)

నెల్లూరు జిల్లాలో
కాంగ్రెసుకే విజయం
గోపాలరెడ్డిగారి ఆశాభావం

కనిగిరి, డిసెంబరు 21: తెను పర్యటాను భావంబట్టి నెల్లూరు జిల్లాలో అన్నిస్థానాలు కాంగ్రెసుకే లభించే అవకాశం కన్పిస్తున్నదని గౌ॥ జెబవాడ గోపాలరెడ్డిగారు మా విలేకరితో అన్నారు.

కనిగిరిలో సభ జరిపి, ప్రత్యర్థిపార్టీ నిమర్శలకు జవాబు చెప్పగా అని అడుగగా యిస్తాను వ్యవధిలేదు, యీ నేల 28, 29 తేదీల వస్తేనని అన్నారు. ఇంత రెండు నెలలనుంచి ఉప్పుకాలియ్యం యిస్తున్నారు అని చెప్పగా, తాడేపల్లి గూడెంనుంచి మంచి బియ్యం వచ్చాయి. యీ వారం నుంచీ యిస్తారు అని బదులు చెప్పారు. సాయంత్రం 4 గం॥ లకు తాలూకాలో, పర్యటనార్థం బయలు జరి వెళ్ళారు.

తాడేపల్లి గూడెంలో
పోటీ స్థితి

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 20: యెన్నికలనేదీ పవిత్రిస్తున్న కొలదీ ఉభయ రాజకీయపక్షాలు, స్వతంత్ర అభ్యర్థులు, ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. ఇంటింటికెవెళ్ళి ఓట్లు యిప్పించ వలసిందని విజ్ఞప్తులు చేస్తున్నారు. గోడలనిండా తాటికాయలంత అక్షరములతో మా పార్టీకే ఓట్లు యిప్పించండి అని వ్రాస్తున్నారు. జీపులకు దూరదర్శనా యంత్రములను అమర్చి వాడ వాడలా యెన్నికల ప్రచారం రాత్రులపూట సాగిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు పార్టీ అంగబలం లేకపోవటంచేత, చాలా ప్రశాంతముగా వారి ప్రచారము సాగిస్తున్నారు. ప్రతిరోజు ప్రతి గ్రామంలో బహిరంగ సభలుచేసి, బుర్రకథలు చెప్పించి. తిత్వాలా ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా నోటుచేయు వ్యక్తులు, కొందరు యింతివరకు ఓటర్ల జాబితాలు కూడ లేదని అనుకొంటున్నారు. తీరా యెన్నికలరోజున వారి బూతులవద్ద కూర్చు నేందుకు ఏజంట్లుగూడా దొరకటం చాలా కష్టమేమో. ధియేటర్లల్లో ఓట్లు యిప్పించవలసిందని పైదొడ్డాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అలంపురం నియోజక వర్గంలో కమ్యూనిస్టులు ప్రజాపార్టీని బలపర్చుటకు తీర్మానించారని తెలియు చున్నది; అధికంగా ఓట్లు సంపాదించుతారనే, యాదేశములో మేము స్వతంత్రులుగా యెన్నికలలో నిలబడ్డాము కాని గెలిచే యుద్దేశము మాకు లేదని అంటున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్టు గోల్పోవలసి వస్తుందని అనుకుంటున్నారు. కాంగ్రెసు ప్రజాపార్టీల మధ్య తీవ్ర పోటీయున్నది. యింతివరకు యెన్నికల వాలంటర్లు ప్రచారం చాలా ప్రశాంతముగా సాగుతోంది. స్వ. వి.

చంద్రగిరి నియోజకవర్గం:
కాంగ్రెసు గెలిచేసూచన

తిరుపతి, డిశంబరు 20: చంద్రగిరి డివిజన్‌లో ఆయా పార్టీలతరపున ఎన్నికలకు పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం తీవ్రంగా కొనసాగిస్తున్నారు. తెను తెనుపార్టీల కార్యక్రమాలను గ్రామస్థులకు వివరిస్తున్నారు. పెరపెర్చగలిగినా లేకపోయినా ఏవేవో వాగ్దానాలు చేస్తున్నారు. అయితే, యీ ఎన్నికల ప్రచారంలో యిదివరకు చూడని విశేషా లేమంటే, ఓటర్లు, ప్రచారానికివచ్చే అభ్యర్థులను అతిథులను గుక్కతిప్పకో కుండా ప్రశ్నలు వేయడం, ఒక్కొక్కప్పుడు అభ్యర్థులువాటికి సరియైన సమాధానాలివ్వలేకపోవడం, ఓటర్లుగూడా తాము యే యే పార్టీలకు లేదా ఏ యే అభ్యర్థులకు ఓటివ్వదలచారో బయటకు చెప్పడంలేదు. ఈ ప్రాంతంప్రజలలో గూడా కొందరికి కాంగ్రెసు కాంగ్రెసు పరిపాలనఅంటే అసంతృప్తి లేకపోలేదు. గాని, అయితే కాంగ్రెసు సంస్థనుబట్టేగాక, ఆ సంస్థలో పలుకుబడికల పెద్దలనుబట్టి, వీరు కాంగ్రెసుకే ఓటుచేయవచ్చునని తెలుస్తున్నది. కాబట్టి యీ ఎన్నికలలో, ఈ డివిజను లో కాంగ్రెసు గెలువవచ్చు.

రాజమండ్రిలో వివిధపార్టీల
ప్రచారం

రాజమండ్రి, డిసెంబరు 15: కాంగ్రెసు: శ్రీ మాగంటి బాపినీడు ఎం. ఎల్. ఏ. గారు నిన్నటిరోజున కాంగ్రెసు



దీనితో దంతములు
మెరియును మిక్కిలిపరి
శుభ్రముగా యుండును

వార్తా ఆర్డరు నిచ్చి నేడే తెప్పించుకొని లాభము పొందండి.

రోజ్వెల్తో నమూనా కేకిచేలో

కేవలము 25-0-0 లోనే

*ఉడుకుడుకుకూవార్తలు *మంచిమంచిపాటలు పద్యములు *మనోహరకథలు విని ఆనంద మొందవలెనన్న నేడే ఆర్డరునిచ్చి తెప్పించుకొని ఆనంద మొందండి సేఫిబాగ్ ఇంకను కావలసినవస్తువులు వెంటనే ఉచితముగా ఇవ్వబడును. వెల-పావర్ఫుల్ సెట్ (1సం) 30-0-0 సాధారణమైనది (2సం) 25-0-0 సూచన: తమఅడ్రసు ఇంగ్లీష్‌లో నైన హిందీలోనైన స్పష్టముగా వ్రాయండి.
VIGYAN KENDRA. (A.P M.)
ULLUNDUR CITY. (E. P)

కానుకలు
కుటుంబంలో అందరికీ
పండుగదినాలకు మీకుటుంబంలో ఎవరికైనా మన సార కానుకకు ఇవ్వదగిన సుప్రసిద్ధమైన శాండోగడియారాలను మీకు మేము బహూకరిస్తున్నాము.

'SANDOW' WATCHES



1 "శాండో ఆర్ రెజిస్" 3013 మాడెల్. సెల్ఫ్-వైండింగ్ గడియారం. వాటర్‌ప్రూఫ్. షాక్ ప్రూఫ్. అన్టి మాగ్నెటిక్, 17 జూ. 10½" మూవ్‌మెంటు. సెంటర్ సెకండ్లు. స్టెయిన్‌లెస్ కేసు. రు. 198/
2 "శాండో ఆర్ రెజిస్" 3262 మాడెల్ వాటర్‌ప్రూఫ్. షాక్‌ప్రూఫ్. అన్టిమాగ్నెటిక్ 15 జూయెలు) 10½" మూవ్‌మెంట్ సెంటర్ సెకండ్లముల్లు, డ్యుయో-మెటల్ కేసు. రు. 170/
3 "శాండో" 3212 మాడెల్. 15 జూ. అందమైన లివర్ రిస్టువాచి. 10½" మూవ్‌మెంటు. డ్యుయో మెటల్ కేసు. రు. 144/ 2తో మెటల్ సెకండ్లముల్లుతో రు.152/.
4 "శాండో" 3031 మాడల్. 15 జూ. లివర్ వాచి. 30 మైక్రోస్ రోలుగోల్డు కేసు 10½" మూవ్‌మెంటు. రు. 111/ మాడెల్ 3032 డ్యూయో - మెటల్ కేసు. రు. 106/
5 "శాండో" 3127 మాడెల్. స్త్రీలకు 15 జూయెల్సు 5½" మూవ్‌మెంటు ఎన్నో సంవత్సరాలు దృఢమై నమ్మకమైనది అందమైన వెండి పూతరజతము ఆకర్షణీయంగా కలదు. 18క్యా. బంగారు కేసు. రు. 196/.

FAVRE LEUBA

ఫేవర్ లూబా & కంపెనీ లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా

LAS. (B)

పత్రికలబాధ్యత

సత్యనారాయణరావుగారి అభిప్రాయం

తెనుగుపత్రికల ప్రదర్శన

మదరాసు, డిశంబరు 22: దేశం సుసంఘటితమై, ప్రజలలో జాతీయ భావం అలవడేవరకు భాషారాష్ట్రాలలాంటి సమస్యలను పెట్టకో కూడదని ఒక అభిప్రాయం బల్లడించబడింది. ఈ అభిప్రాయంతో ఎందరు ఏకీభవిస్తారనేది పెద్ద సమస్య. ఎందుకంటే మనకు తెలిసినంతవరకు ఈ విషయమై చాలకాలంగా చర్చలు, సభలు, తీర్మానాలు జరుగుతున్నాయి. భాషా ప్రయుక్తంగా రాష్ట్రములను విభజించుటవలన దేశ ఐక్యతకు జాతీయతకు భంగం కలుగదనేది సుస్పష్టం. స్విట్జర్లాండ్, అమెరికాలలో భాషా వ్యత్యాసము, రాజ్యాంగ తేడాలున్నా వర్తక వాణిజ్యాలు, సైనిక వ్యవహారాలు మొదలయిన వానిలో వివిధ రాష్ట్రాలు జాతీయతకు విఘ్నం లేకుండా సమర్థిగ వ్యవహరించు కుంటున్నాయి. మన రాజ్యాంగంలో కూడా ప్రస్తుతం అనేక రకములయిన రాష్ట్రాలున్నాయి. అందువలన జాతీయత నష్టపడలేదు. మరి కొన్ని రాష్ట్రాలను సృష్టించినా జాతీయతకు నష్టమేమీ రాబోదు" అని న్యాయమూర్తి శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణ రావుగారు సంస్కృతి-పత్రికల ప్రదర్శనోత్సవానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ప్రార్థనానంతరం సంస్కృతీ సమితి కార్యకర్త శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు తెలుగు భాషాసమితి ఆశయాలను గూర్చి విజ్ఞానసర్వస్వ ప్రకటనను గూర్చి ఈ ప్రదర్శనోద్దేశ్యములు గూర్చి చెప్పి స్వాగతమిచ్చారు.

శ్రీ సత్యనారాయణ రావుగారు విజ్ఞానసర్వస్వ ప్రచురణకు కృషిచేస్తున్నందుకు, శ్రమపడి అపూర్వ గ్రంథములను, పత్రికలను సేకరించి ప్రదర్శనం ఏర్పాటు చేసినందుకు కార్యకర్తలను అభినందించారు.

పత్రికలగూర్చి మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణరావుగారిలా అన్నారు. మనకు తెలిసినంతవరకు పత్రికలు శతాబ్దంనుండి ప్రచురించబడుతున్నాయి. ఇప్పుడు దినపత్రికలు, మాసపత్రికలు, వారపత్రికలతో దేశం నిండిపోయింది. వార్తాపత్రికలు ఇప్పుడున్న పరిస్థితులలో పరియైన సేవచేయవలెనంటే, ప్రజాస్వామ్యం క్రమంగా నడవవలెనంటే పత్రికలు నిర్భయంగా అభిప్రాయాలను వెల్లడించుట అవసరం. స్వాతంత్ర్యం వచ్చినతరువాత అనేక సమస్యలు వచ్చాయి. అందులో ఆంధ్రరాష్ట్రం ఒకటి. దానిని గూర్చి చెప్పదలచుటలో లేదు. ఎన్నికలున్నాయి. ఎవరికి ఇవ్వాలి ఏ పార్టీకి ఇవ్వాలనేవి వున్నాయి. ఇటువంటి విషయాలలో పత్రికలు స్వతంత్ర అభిప్రాయాలను ప్రకటించాలి. శాసనసభలో జరిగే శాసనములను విమర్శించి మంచిచెడ్డలను ప్రజలకు తెలియచెప్పాలి. ఇటీవల స్థానిక పత్రికలు ఎక్కువ అయ్యాయి. వానిలో వ్యక్తి దూషణ, భూషణలు తప్ప మరేమీ లేదు. అటువంటివి ప్రచురించుట కంటె ఊరుకుంటే మంచిది. ఈ విషయాలన్నింటినీ ఈలాంటి సమావేశాలలో చర్చించుట మంచిదన్నారు.

లాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు ప్రదర్శనమును ఆరంభిస్తూ ఇట్లా అన్నారు. భాషా విషయంలో చాల ఇబ్బందులు, అందులో ముఖ్యంగా దక్షిణ దేశంలో చాలవున్నాయి. పిల్లలకు ఎన్ని భాషలు నేర్పాలి. ఏ భాషలు నేర్పాలి. ఎంతవరకు నేర్పాలి, అనేవి వున్నాయి మాతృభాష అంటే చిన్నప్పటి నుండి ఇంట్లో మాట్లాడేభాష విద్యాలయాల్లో దాని ప్రాధాన్యము అందరూ ఎరిగినదే మాతృభాషద్వారా బోధించిన సులభంగా, తొందరగా నేర్చుకుపోవడమనే విషయమై అభిప్రాయభేదాలకు అవకాశంలేదు. అనేక కారణాలచేత ఆ పద్ధతి మనదేశంలో లేదనే చెప్పవచ్చును. కొత్తగా ప్రారంభించవలసి వుంటుంది. మన కళాశాలల్లో ఇంగ్లీషు నేర్పటానికి ఆంగ్లేయులే కారణం కాదు. మనవాళ్లు కూడా కొంతమంది నాయకులు పట్టుపట్టారు. మాతృభాషద్వారా నేర్పకపోవుట వలన అనేక ఇబ్బందులున్నాయి. అనేకమందికి కొత్తవిషయాలు నేర్చుకొనుటకు శక్తిలేకుండ. ఇది ఇల్లా వుండగా జాతీయభాష వుండాలని నిర్ణయించుకున్నాం. అంటే పిల్లలు నాలుగు భాషలకు దక్కువకాకుండా నేర్చుకోవలసివస్తోంది. భాష విజ్ఞానసంపాదనకు అనుకూలమైనదిగా వుండాలి. పాఠవిషయంలో అభిప్రాయ భేదాలు ఎక్కువగా వున్నాయి. కొన్ని విషయాలు అనుభవంమీదగాని దారికి రావు. తొందరపడియేమీ లాభంలేదు. ఎందుకంటే ముందు చేయవలసినవి అనేకంవున్నాయి. ఏదిముందు యేది వెనుక అని ఆలోచించుకోవాలి. ముందు జాతీయతా ఐక్యత అవసరం. దానికి భాష పరమశత్రువుగా తయారైంది, మాతృభాషమీద యెంత అభిమానం ఉన్నా దేశఐక్యతకు ఇబ్బందివచ్చే విషయాలను ప్రస్తుతానికి కట్టిపెట్టాలి. దేశక్షేమము, దేశఐక్యతి ముఖ్యం. ఇన్ని సంవత్సరాలనుండి నిలబడివున్న ఆంధ్రత్వం చిరస్థాయిగ వుంటుంది. అందువలన ఈ విషయంలో ఆవేశంయేమీ అవసరంలేదు. చేయవలసిన విషయాలెన్నో వున్నాయి. నేను ఫలానావాడిని అని అనుకోవటంవల్ల నే అనేక చిక్కులు వస్తూవున్నాయి. స్వలాభం కోసం అల్లా అనుకుంటున్నారు తప్ప మరేమీ లేదు. ఇటువంటి తిగాదాలు లేకుండా భాషా సేవ చేయుటకు పిల్లున్నాయన్నారు.

పత్రికలు గూర్చి ముచ్చటిస్తూ న్యాయమూర్తులలాగ పనిచేసే పత్రికలు ప్రపంచంలోనే కనబడవనీ నోటిమాటతో ఏమిచేస్తామో పత్రికలుకూడా ఆపనే చేస్తున్నాయనీ రాజకీయ విషయాలలో పనిచేసేవారికి ఎంత గౌరవమో రాజకీయ పత్రికలకు కూడా అంతే గౌరవం వుంటుందనీ అందువలన సాధారణజనులు పత్రికలలో వ్రాసిందల్లా నిజమని నమ్మటంలో పొరపాటున్నారు. "భారతి" లాంటి పత్రికలు సారస్వత సేవచేస్తూవున్నాయనీ అటువంటివానిని ప్రోత్సహించాలన్నారు.

పత్రికలవల్ల గ్రామ్య గ్రాంథిక భాషా వివాదం నశించింది. గ్రామ్యం స్థిరపడింది. ఇక అది నింద్యము కాకుండా ప్రమాణములు నిర్ణయించవలసిన సమయం వచ్చింది. సంస్కృతంలోని వేదాంత శాస్త్ర గ్రంథములను మాతృభాషలలోకి తర్జుమాచేసి అందరికీ అందుబాటు చేయాలి. వాడుకలోవున్న పదాలను వాడుట అవసరం. ఈ విషయాలన్నింటినీ మీరు పరిశీలించాలని శ్రీ గోవిందరాజులునాయుడుగారన్నారు.

శ్రీ సత్యనారాయణరావుగారు అంత్యోపన్యాసం చేస్తూ దేశం అంతా ఐక్యతి చెకూరేవరకు, అందరికీ ఏకగ్రీవమైన భావం కలిగేవరకు భాషారాష్ట్రసమస్యలాంటివి పెట్టుకొనుట సమంజసం కాదని శ్రీ నాయుడుగారు వెల్లడించారు. ఈ అభిప్రాయంతో యెంతమంది ఏకీభవిస్తారనేది సమస్య. అదే పెద్దసమస్య. ఎందుకంటే మాకు తెలిసినంతవరకు ఈ సమస్య గూర్చి చాలాకాలం నుండి చర్చలు, సభలు, తీర్మానాలు జరిగివున్నాయి. కేవలం భాషారాష్ట్రాలు ఏర్పరచినందువల్ల దేశంలో ఐకమత్యానికి భంగం కలుగదనేది స్పష్టం. ఇప్పుడు రాజ్యాంగంక్రింద అనేక రకములైన రాష్ట్రాలున్నాయి. ఇంకా కొన్ని రాష్ట్రాలుగ విభజించినా జాతీయతకు భంగంరాదని అనుకోనేవారు వుండవచ్చును. ఇందులో ఏది సమంజసమో యోచించాలి.

మాతృభాష గూర్చి మాట్లాడుతూ కొన్నాళ్లిపాటు ఇంగ్లీషు అవసరమని తోస్తోందనీ అన్నిభాషలకు మాతృకయైన సంస్కృతమును చంపి భాషా ప్రమాణమును తగ్గించుట మంచిదిగాదని అన్నారు.

పత్రికలు రాజకీయాలలో ఒక పక్షము వహించక చట్టములను విమర్శించి పూర్వపక్షంచేసి నిర్భయంగా అభిప్రాయములు నెలడించి వానిఅంతార్థమును తెలియజేయు పత్రికలే పత్రికలనిపించుకుంటాయన్నారు.

డా॥ గిడుగు సీతాపతిగారు అభినందనలు తెలిపారు.

ప్రదర్శనంలో మారేళ్ళ క్రితం ప్రకటించబడిన పత్రికలు తెలుగులిపి అభివృద్ధిని తెలుపుపటములు నన్నయ కాలం నుండి నేటివరకుగల తెలుగు కవులు చేసిన ప్రభుత్వ బహుమానములు పొందిన వారి వివరాలు తెలుపు పలకలు వున్నాయి. పూర్వ కాలంలో అచ్చు అయిన పాఠ్యపుస్తకాలలో చెప్పుకోతగ్గది రావిపాటి గురుమూర్తి శాస్త్రిగారి "నీతిచరిత్ర, వ్యాకరణము" ఇవేగాక. ఆంధ్రపత్రికా కార్యాలయం నుంచి, వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారి నుండి మ్యూజియం నుండి సేకరించిన ప్రాచీన, నవీన గ్రంథాలు పత్రికలు ప్రదర్శనంలో ముఖ్యంగా చూడదగినవి.

పత్రికలు సంస్కృతి

శ్రీవెంకటేశ్వరరావు ప్రభృతుల ప్రసంగాలు

మదరాసు, డిసెంబరు 28: తెలుగు భాషా సమితి యాజమాన్యమున ఏర్పడిన సంస్కృతి సమితి పక్షాన జరుగుతున్న తెలుగు పత్రికల ప్రదర్శనము సభల సందర్శనమున నిన్న సాయంత్రం రాజాజీ హాలులో "పత్రికా పరిషత్" జరిగింది. ఈసభకు ఆంధ్రసభ సంపాదకులు శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు.

శ్రీపందిరి మల్లికార్జునరావుగారు స్వాగతమిస్తూ పత్రికలు విజ్ఞాన ప్రచారసాధనములని కనుక వానిని గురించి తెలుసుకొనుట అవసరమని అన్నారు.

శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ దేశభాషా పత్రికలు ఉచ్ఛస్థాయికి వచ్చాయనీ అందులో తెలుగు పత్రికలు తృతీయ స్థానం పొందుతాయనిఅన్నారు. పదిసంవత్సరాలకు పూర్వం తెలుగు పత్రికలకు 10 వేలకు మించి ప్రచారం వుండేదికాదు. ఇప్పుడు 50 వేల వరకు ప్రచారం వున్న పత్రికలున్నాయి. అయినా దేశభాషాపత్రికలు విదేశాలలో వలె పరిపూర్ణము, సమగ్రము కాలేదు. అందుకు ధనం చాలకావాలి. పత్రికలకు ఆర్జన ఎంతో హెచ్చుగ వుంటే అవి ప్రజలకు సేవ అంతా హెచ్చు చేయగలవు. అంతమాత్రం చేత ఎక్కువ ఆర్జనగల పత్రికలు ఎక్కువ ప్రజాసేవ చేస్తూవున్నాయనుటకు వీలు లేదు. పత్రికా రచయితలకు తగిన వేతనము లివ్వవలసి వస్తున్నది. ఇక వాల్గవడి పరలోకమనేదివుంది. అదికూడా ఇప్పుడు పోయింది. వ్యక్తికి పరిపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చాం. వ్యక్తికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి మొదట్లో కారణం తెలుగు దేశంలో శ్రీ వీరేశలింగం పంతులుగారు. వారి వ్యక్తికి స్వాతంత్ర్యంఇవ్వడానికి ప్రయత్నం చేశారు. సంఘ శ్రేయస్సును వ్యక్తి శ్రేయస్సును సమన్వయం చేయుటకుఏర్పడినవే ధర్మశాస్త్రాలు.

"మనకుపుండే ప్రమాణములు ప్రత్యక్షము— శాబ్దము— అనుమానము— పాశ్చాత్య సంస్కృతివల్ల శాబ్దం పోయి ప్రత్యక్ష, అనుమానాలు పరమప్రమాణములైనాయి. ఇవిరెండూ పుంటే చాలదు. ప్రత్యక్షమైన జ్ఞానము పరిపూర్ణంకాదు. ఇవంతా మన సంస్కారములలో వచ్చిన మార్పులకు ఉదాహరణగామాత్రం చెప్పాను. గత నూరుసంవత్సరములలో వచ్చిన ఉద్యమములు వ్యక్తిస్వాతంత్ర్యం యిచ్చినాయి. వ్యక్తిబలపడేటప్పటికి సంఘం మీద దురాక్రమణచేస్తాడు. వ్యక్తి, సమష్టి సంఘర్షణ ఒకరీతిగ నడవదు. వ్యక్తిసంఘానికి పీడగ పరిణమించినప్పుడు సంఘం బలపడుతుంది. తిత్వీలితీ మీ సామ్యవాదము. కనుక యీ మార్పులన్నీ మనపత్రికలలో కనబడుతూ వుంటాయి. మనము అభ్యుదయమార్గమునుకొన్నదానిని పత్రికల ద్వారా ప్రబోధం చేస్తూవున్నాం. లౌకికమైన కళలు ఒకవిధంగా జ్ఞానము కర్మలు ఒకవిధంగా సంస్కారం పొందాయి. జ్ఞానం ఈలోకాన్నిగురించి తిన్నగురించి విమర్శచేసి ఈ లోకము నేదమనకల్పితమని, అంతా కల్పనా స్వరూపమని లోకానికి సుస్పష్టంచేయి. మన మనస్సును తీసివేస్తాయి. కర్మద్వారాపొందే సంస్కారంవుంది కళలు జగత్తునిజమని అంటాయి. దీనికి కళాప్రపంచరూపం కల్పించి రసమంటున్నాడు. జ్ఞానమునకు రూపములేదు. దానిని అంతా పొందలేరు. కర్మాచరణకూడ చేతికాదు. ఇవి చేతిగాని వారికి సులభి మార్గము ఏర్పరచినాయి. కనుక అరూపమునకు రూపం కల్పిస్తాయి కళలు. విశ్వం ప్రత్యక్షంకాదు. విశ్వంలోవుండే విషయాలు ప్రత్యక్షం. జ్ఞానమునకు కళలు రూపకల్పన చేస్తాయి. రూపం ద్వారా అరూపమును పొందటం, రసము ద్వారా ఆనందమును పొందటంమార్గం. ఈ మార్గమునే మనవాళ్లు ప్రచార సాధనముగా ఉపయోగించారు. ఇప్పుడు మనమూ ఉపయోగిస్తూవున్నాము. ఈ ప్రచారము యంత్రం ద్వారా జరుగుతూ వుంది. ప్రజాస్వామ్యయుగంలో యంత్రం అవసరం. కళల ప్రచారంకూడా యంత్రం ద్వారా చేయవలసి వస్తోంది. కొలవశమున అనేక మార్పులు వస్తూవున్నాయి. నాగరికతలో వచ్చే సంఘర్షణల ప్రాబల్యం పత్రికలలోకూడా కనిపిస్తోంది. కనుక పత్రికలపై ఎక్కువ బాధ్యతవుంది. ఇటువల ప్రధాన మంత్రి నెహ్రూ యంత్రి యుగములో శిష్టులకు స్థానంలేదనిఅన్నారు. పత్రికలవారు శిష్టులు, ద్రష్టలు. సత్యదర్శకులై ప్రజలకు తిరుణోపాయం కావాలని ఆశించుచున్నాను."

శ్రీమతి చిన్న ఘంటమ్మగారు "స్త్రీల పత్రికలు" గూర్చి మాట్లాడుతూ ఇవి ప్రత్యేక పత్రికల క్రిందికి వస్తాయనీ స్త్రీలకు ప్రత్యేక పత్రికలనటంలో అర్థం లేదన్నారు. స్త్రీల పత్రికలు పురుషులకుకూడా గుర్తించేటట్లు లేనందున ప్రచారం తక్కువై నిలబడటమే కష్టంగావుంది. స్త్రీల పత్రికలలో పురుషులకు పనికి వచ్చే శీర్షికలు వేస్తే మంచిదన్నారు.

శ్రీ విద్వాన్ విశ్వంగారు పత్రికలు-సాహిత్యప్రగతిగూర్చి ప్రసంగించారు. జీవితం వ్యక్తిగతమైనప్పుడు సాహిత్యం, కవిత్వం రెండూకూడా పత్రికలద్వారానే బాహ్యమవనివచ్చింది. సాహిత్యం దశా మార్పులతోపాటు మారుతూ వుంటుంది. ఇప్పుడు నాట్యంతో సంబంధంపోయి గానానికి, గానంతో సంబంధంపోయి కవిత్వానికి శక్తిపోయిందని ఒక మహారచయిత అన్నాడు. పత్రికలు వచ్చినతరువాత సాహిత్యంలో మార్పువచ్చింది. గేయ రచన వ్యాసరచన-భావకవిత్వం ప్రచారంలోకి వచ్చాయి. సాహిత్యవిమర్శ ఒకటి వచ్చింది. బాల విజ్ఞానం ఏర్పడింది. పత్రికలువచ్చినతరువాత ఒక అనర్థం గ్రంథచౌర్యంకూడా వచ్చిందన్నారు.

సోమశేఖరశర్మగారు

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు తెలుగు ముద్రణ పుట్టుపూర్వోత్పత్తి రాలుగూర్చి ప్రసంగిస్తూ మొట్టమొదట అచ్చును కనిపెట్టినవారు చైనావారు. ప్రచారంలోకి తెచ్చినవారు యూరోపియనులన్నారు. మొట్టమొదట మన దేశంలో అచ్చుయంత్రమును 1550 లో స్థాపించారు. మొదటి పుస్తకం 1560 లో అచ్చుఅయింది. అచ్చు 1737 లో సింహళంలోను, 1777 లో మద్రాసులోను, 1778 లో కలకత్తాలోను 1790 లో బొంబాయిలోను ప్రవేశపెట్టబడింది. మొట్టమొదట తెలుగులో అచ్చు అయింది మతి సంబంధమైన పుస్తకం. మదరాసులో మొదటగా 1707 లో తెలుగు వ్యాకరణం అచ్చు అయింది. తెలుగు దేశంలోనేగాక ఇతర దేశభాషలలో కూడ కృషి జరిగింది. ఈ కృషి ఫలితంగా ద్రావిడ భాషా సిద్ధాంతం ప్రారంభమైంది. తరువాతి అచ్చులో చాలా మార్పులు వచ్చాయి. మన అక్షరాలు అచ్చుకు చాల ప్రతిబంధకంగా వున్నాయి. లిపిని సంస్కరించినగాని లాభం పొందుటకు వీలుకనబడుటలేదు. లిపిని లిపోటైపుకు అనుకూలంగా సంస్కరించాలి. అందుకు ప్రయత్నం కట్టుదిట్టంగా జరుగుటలేదు. లిపిని ఏ విధంగా సంస్కరించిన బాగుంటుందో ఆలోచించుట అవసరమన్నారు.

శ్రీ గిడుగు సీతాపతిగారి అభినందనలతో నాటి కార్యక్రమం ముగిసింది.

రెండవ రోజు కార్యక్రమం

మదరాసు, డిసెంబరు 23: తెలుగు భాషాసమితి సంస్కృతి సమితిపక్షాన ఈవారం ఉదయం శ్రీ తాపీధర్మారావుగారి అధ్యక్షతను పత్రికల వ్యాఖ్య సంహితి జరుపబడింది. శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు సభ్యులకు స్వాగతమొసగారు.

అధ్యక్షులు శ్రీ తాపీ ధర్మారావుగారు ప్రారంభంలో మాట్లాడుతూమన తిత్వంలో జీర్ణించియున్న పోకడలను ప్రతిబింబింపచేస్తూ స్వేచ్ఛతో జరపాలని పత్రికల స్వేచ్ఛకు ప్రతిబంధకములైన చట్టాలను నిరోధించాలని విన్నవించారు.

శ్రీ పందిరాజు చలపతిరావుగారు "ప్రాచీన పత్రికలు" గూర్చి వ్రాసి పంపిన వ్యాసం శ్రీ వేమరాజు భానుమూర్తిగారు చదివారు.

శ్రీమతి వ్యాయపతి కాపేశ్వరమ్మగారు పిల్లల పత్రికలు గూర్చి ప్రసంగించారు.

శ్రీ చావలి వంకటహనుమంతరావు "పత్రికలు నేటి పరిస్థితులు" గూర్చి వ్రాసి పంపిన ఉపన్యాసం శ్రీ గిడుగు సీతాపతిగారు చదివారు.

శ్రీ మోటూరి సత్యనారాయణగారు కందనాలు సమర్పించారు.

నెహ్రూ సభలలో ఆంధ్రరాష్ట్ర ప్రదర్శనలు

స్వామీ సీతారాం సంకల్పంపై విమర్శ

విజయవాడ, డిసెంబరు 21: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్రదేశంలో పర్యటించేటప్పుడు, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణవాంఛను వ్యక్తం చేయడానికి ప్రదర్శనలు జరపాలి అని స్వామీ సీతారాంగారు ఆదేశ మివ్వడం మూలంగా, అతివాదులు, మతోన్మాదులు, దౌర్జన్యపరులు యీ అవకాశాన్ని స్వార్థప్రయోజనానికి బాగా వినియోగించుకో ప్రయత్నిస్తున్నారని, కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు పేట బాపయ్యగారలు హెచ్చరిస్తున్నారు.

"ఈ వ్యతిరేక ప్రదర్శనలు ప్రమాదభూయిష్టమైనవని, వీటిని ఆంధ్రులు సహించరని స్వామీ సీతారాంగారు గుర్తించాలి" అని వీరు కోరుతున్నారు.

"ప్రస్తుతం ఎన్నికల వాతావరణంలో యిలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడంకంటే, ఆంధ్రదేశ పర్యటన సందర్భంలో, ఎక్కడో ఒకచోట పండిట్ నెహ్రూను కలుసుకొని ఆంధ్రులతిరపున రాష్ట్ర నిర్మాణం గురించి వారికి నివేదించాలని స్వామీ సీతారాంగారు అనుకొని ఉంటే బాగుండేది.

దిట్టంగా జరుగుటలేదు. లిపిని ఏ విధంగా సంస్కరించిన బాగుంటుందో ఆలోచించుట అవసరమన్నారు.

శ్రీ గిడుగు సీతాపతిగారి అభినందనలతో నాటి కార్యక్రమం ముగిసింది.

రెండవ రోజు కార్యక్రమం

మదరాసు, డిసెంబరు 23: తెలుగు భాషాసమితి సంస్కృతి సమితిపక్షాన ఈవారం ఉదయం శ్రీ తాపీధర్మారావుగారి అధ్యక్షతను పత్రికల వ్యాఖ్య సంహితి జరుపబడింది. శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు సభ్యులకు స్వాగతమొసగారు.

అధ్యక్షులు శ్రీ తాపీ ధర్మారావుగారు ప్రారంభంలో మాట్లాడుతూమన తిత్వంలో జీర్ణించియున్న పోకడలను ప్రతిబింబింపచేస్తూ స్వేచ్ఛతో జరపాలని పత్రికల స్వేచ్ఛకు ప్రతిబంధకములైన చట్టాలను నిరోధించాలని విన్నవించారు.

శ్రీ పందిరాజు చలపతిరావుగారు "ప్రాచీన పత్రికలు" గూర్చి వ్రాసి పంపిన వ్యాసం శ్రీ వేమరాజు భానుమూర్తిగారు చదివారు.

శ్రీమతి వ్యాయపతి కాపేశ్వరమ్మగారు పిల్లల పత్రికలు గూర్చి ప్రసంగించారు.

శ్రీ చావలి వంకటహనుమంతరావు "పత్రికలు నేటి పరిస్థితులు" గూర్చి వ్రాసి పంపిన ఉపన్యాసం శ్రీ గిడుగు సీతాపతిగారు చదివారు.

శ్రీ మోటూరి సత్యనారాయణగారు కందనాలు సమర్పించారు.

ఆంధ్రులకు స్వామీ సీతారాం విజ్ఞప్తి

గుంటూరు, డిశంబరు 22: స్వామి సీతారాం ఆంధ్రులకు యీ దిగువ విజ్ఞప్తి చేస్తున్నారు. "ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యాపరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం యిప్పుడప్పుడే పూనుకొనేట్లు లేదని, ఆచార్య వినోబాభావే, 10 వ తేదీన ఢిల్లీలో నా మిత్రునితో చెప్పారు. వాల్తేరులో అమృతికార్ ఉపన్యాసము, ఛత్రి పూర్‌లో మెహతాబ్ ప్రసంగం, వారి వ్యక్తిగత అభిప్రాయాలను ఆశాభావాన్ని వల్లడిస్తున్నవే గాని, ఆంధ్ర రాష్ట్రం విషయమై కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని తెలుపుటలేదు. ఈ లాలింపు లన్నింటిని విస్మరించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వాంఛను వ్యక్తంచేస్తూ టెలిగ్రాంలతో, నివాదాలతో, నెహ్రూను ముంచి ఎత్తాలని ఆంధ్రులకు నా విన్నపం. ఆంధ్రరాష్ట్ర ప్రదర్శనలు, వ్యతిరేక ప్రదర్శనలు గాగాని, అసహనంగాగాని, నెరుసంఘటనలకు దారితీసేవిగా గాని ఉండకూడదని హెచ్చరిస్తున్నాము. నెహ్రూ, కాంగ్రెసు సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి అధినేత. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని, కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆయన పట్టుదలతో కోరేటట్టు, ఆ కోరికను, ప్రధాన మంత్రిగా ఆయనే అంగీకరించేట్లు మనం చేద్దాం."

నెహ్రూ స్వాగతానికి నర్సరావుపేటలో ఏర్పాట్లు

నర్సరావుపేట, డిసెంబరు 18: ఈ 27 న నెహ్రూగారు యిక్కడకు వస్తున్నందువల్ల తగు ఏర్పాట్లు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు, గుంటూరుజిల్లా కలెక్టరు జిల్లాపోలీసు సూపరింటెండెంటు, పి. ఐ. జి. గార్లతో యిక్కడకువచ్చి స్థానిక ఎం. ఎల్. ఎ. కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతులతో సంప్రదింపులు జరిపారు.

నెహ్రూగారికి స్వాగతపత్రం సమర్పించాలని స్థానిక పురపాలక సంఘ సభ్యులు మొన్నటి సమావేశంలో తీర్మానించుకొన్నారు. (స్వ. వి.)

రాజమండ్రిలో ఏర్పాట్లు

రాజమండ్రి, డిసెంబరు [illegible] ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు నీలం సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుగార్లు ఈ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు మల్లిపూడి పళ్ళంరాజు సహాయ కార్యదర్శి తివ్వలవీరాస్వామి, కేంద్ర ఆహారశాఖ పుపమంత్రి సుపలికంటి తిరుమలరావు గార్లతో నేడిక్కడకు వచ్చారు. నెహ్రూ ప్రసంగించే స్థలమూ, వేదిక స్త్రీలవసతులు మొదలైన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు అప్పుల నరసయ్యనాయుడు, అసిస్టెంటు సూపరింటెండెంటు ఎస్. పి. సాతూరుగార్లతో రక్షణఏర్పాట్ల విషయం చర్చించారు. అప్పనరంగారావు, దేవతి రామమోహనరావుగార్లు విద్యుద్దీపాల ఏర్పాట్లు చూస్తున్నారు.

కలెక్టరేట్ సెంట్రావు గారుకూడా యిక్కడకు యీ సమస్యాన్నంపచ్చి పైవారితో చర్చించారు. స్వ. వి.

తాడేపల్లిగూడెంలో ఏర్పాట్లు

తాడేపల్లిగూడెం, డిశంబరు 21: కాంగ్రెసు అధ్యక్షులు పండితి జవహర్‌లాల్ నెహ్రూ యీ నెల 27వ తేదీన యిచ్చటకు రానున్న సందర్భమున, చేయవలసిన యేర్పాట్లను గురించి చర్చించేనిమిత్తం, నిన్న సాయంత్రం ఏలూరునుంచిఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజుగారలు జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు అధికారి, తోటర జిల్లా అధికారులతో కలసి యిచ్చటకు వచ్చారు. సంజీవరెడ్డిగారు జిల్లా అధికారులతో బహిరంగసభకు యేర్పాటు చేస్తున్న స్థలము పరిశీలించి వచ్చారు.

కాంగ్రెసు అభ్యర్థులు చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ మూర్తిరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగార్లు, స్థానిక కాంగ్రెసువాదులు మంచాల గెరట్రాజు, కొత్తపల్లి రంగారావు, వెలగల దానిరెడ్డి, చింతలపాటి లచ్చిరాజు, పరిపెల్ల సుబ్బరాజు, చేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొబ్బిడి కేశవరావుగార్లుసంజీవరెడ్డిగార్కి స్వాగతంయిచ్చారు.

వారి గౌరవార్థం "బాబూజీ కాంగ్రెసు శిబిరం"లో మూర్తిరాజుగారు అల్పాహార విందుచేశారు. జిల్లా అధికారులు, కాంగ్రెసువాదులు పెక్కుమంది పాల్గొన్నారు. జిల్లాకేంద్రం ఆగుటచే నర్సాపురం, తణుకు, భీమవరం తాలూకాలనుంచి, పరిసర గ్రామములనుంచి నెహ్రూను దర్శించుటకు సుమారు 1 లక్ష 50 వేల మంది ప్రేక్షకులవరకు రావచ్చునని అంచనా వేస్తున్నారు. సుమారు 100 మంది కాంగ్రెస